# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 300, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -04 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## జగన్ కు రఘురామ గుడ్ న్యూస్- ఆ హోదా లేకున్నా సీటు..!



- అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కీలక నిర్ణయం తీసుకున్నారు
- శాసనసభలో సీఎం, డిప్యూటీ సీఎం సహా ఇతర ఎమ్మెల్యేలు, మంత్రులు ఇలా అంతా ఎక్కడెక్కడ కూర్చోవాలో సీట్లను ఖరారు
- విపక్ష నేత హోదా కోసం పోరాడుతున్న వైఎస్ జగన్ కు సైతం ముందు వరుసలో సీటు

అమరావతి : ఏపీలో గత అసెంబ్లీ ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితమైన తర్వాత విపక్ష హోదా పొందే అవకాశం కోల్పోయిన వైసీపీ కొంత కాలంగా దీని కోసం పోరాటాలు చేస్తోంది. తమ నాయకుడు వైఎస్ జగన్ కు

## పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి: మంత్రి లోకేశ్



- దశలవారీగా స్కూళ్లలో ప్రహరీగోడల నిర్మాణం చేపడతామన్న మంత్రి
- నాడు-నేడు అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని వెల్లడి
- గత ప్రభుత్వం జీఓ 117తో నిరుపేద పిల్లలకు విద్యను దూరం చేసిందని విమర్శ

అమరావతి : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయి ప్రహరీగోడల నిర్మాణానికి రూ. 3వేల కోట్లు అవసరం అవుతాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఉపాధి హామీ, మన బడి మన భవిష్యత్తు నిధుల కన్వర్జెన్స్ తో దశలవారీగా ప్రహరీగోడల నిర్మాణం చేపడతామన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీగోడల నిర్మాణం, నాడు-నేడు అక్రమాలు, అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలు, కనీస మౌలిక సదుపాయాలు, డ్రగ్స్ నివారణపై శాసనసభ్యులు మిగతా..2లో

# ఇది మన బెంచ్ మార్క్...

## తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

### ఏపీని ప్రపంచ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి ఇది తొలి అడుగు

- తిరుపతిలో హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటు చేసిన హీరో ఫ్యూచర్ ఎనర్జీస్
- రూ.1000 కోట్ల పెట్టుబడి, 2 వేల మందికి ఉపాధి
- ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యం
- వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి : తిరుపతిలోని రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్‌లో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్... పారిశ్రామిక అవసరాల కోసం పీఎన్జీ, ఎల్పీజీతో గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్‌కు సరికొత్త విధానాన్ని అనుసరిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సాంకేతికత కార్బన్ ఉద్గారాలను మిగతా..2లో

## పార్టీ మార్పు ఊహాగానాలపై స్పందించిన డీకే శివకుమార్



- కాంగ్రెస్ పార్టీకి తాను నమ్మకమైన కార్యకర్తనన్న డీకే శివకుమార్
- పార్టీపై తన నిబద్ధతను ఎవరూ ప్రశ్నించలేరన్న ఉప ముఖ్యమంత్రి
- కండిషన్లు పెట్టడం, బ్లాక్‌మెయిల్ చేయడం తన రక్తంలోనే లేదని స్పష్టీకరణ

## బళ్ళారిలో బర్డ్ ఫ్లూ భయం: 3 రోజుల్లో 8000 కోళ్లు మృతిబీ మరో 7 వేల కోళ్లను చంపేశారు



బళ్ళారి: కర్ణాటకలో బర్డ్ ఫ్లూ భయం రోజురోజుకు పెరుగుతోంది. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో బర్డ్ ఫ్లూ కేసులు నమోదయ్యాయి. మొదట ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో బర్డ్ ఫ్లూ వ్యాపించింది. తరువాత మహారాష్ట్ర, కర్ణాటకలో కూడా వ్యాపిస్తోంది. ఇది పౌల్ట్రీ పరిశ్రమపైనా ప్రభావం చూపింది.

## ప్రధాని మోదీ మెచ్చిన గిర్ అభయారణ్యం ప్రత్యేకతలివే..



న్యూఢిల్లీ : గుజరాత్ పర్యటనలో ఉన్న ప్రధాని ప్రధాని నరేంద్ర మోదీ గిర్ వన్యప్రాణుల అభయారణ్యంలో జంగిల్ సఫారీలో పాల్గొన్నారు. రాష్ట్ర అటవీశాఖ గెస్ట్‌హౌస్ 'సింగ్ సదన్' నుంచి ప్రధానితో పాటు కొందరు మంత్రులు, అటవీ శాఖ సీనియర్ అధికారులు జంగిల్ సఫారీకి తరలి వెళ్లారు.

# మా నీటి లెక్కలు తేల్చాల్సిందే..

## ఏపీ ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

### ప్రస్తుతం నిర్మిస్తున్న ప్రాజెక్టుల అనుమతులు, నీటి కేటాయింపుల అంశాన్ని ప్రధాన ఎజెండాగా మంత్రితో చర్చించాం :- సీఎం రేవంత్ రెడ్డి

- సోమవారం ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి..
- సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో భేటీ
- తెలంగాణ ప్రాంతంలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టుల నీటి కేటాయింపులు పూర్తిగా పరిష్కారం కావాలి
- ఇతర ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపే ఇప్పటి వరకు జరగలేదు.
- ఆంధ్రప్రదేశ్ మా ప్రాజెక్టులపై ఎందుకు అభ్యంతరం చెబుతోంది
- తెలంగాణకు నీటి కేటాయింపులు జరిగాక అప్పుడు ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇస్తే దానిపై జీఆర్ఎంబీలో చర్చ చేద్దాం



హైదరాబాద్ : : కృష్ణా జలాల్లో తెలంగాణ ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నదో అలాంటి సమస్య గోదావరి ప్రాజెక్టులపై ఎదురుకోవడానికి తెలంగాణ సిద్ధంగా లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## మేడిగడ్డ ఎన్డీఎస్ఏ రిపోర్ట్ ఇవ్వాలని కోరాం : ఉత్తమ్ కుమార్ రెడ్డి



- సమావేశం అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో బేటీ వివరాలు తెలియజేశారు.
- ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బంకచర్ల పై తమకు తీవ్ర అభ్యంతరాలు
- ఏపీ ఎక్కువ నీరు తీసుకోకుండా చూడాలని కేంద్రానికి వి కేంజ్ఞప్తి
- మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటుపై ఎన్డీఎస్ఏ రిపోర్టును కూడా త్వరగా అందించాలి

## త్వరలోనే మెగా డీఎస్సీ : మంత్రి నారా లోకేశ్



- రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టుల భర్తీకి త్వరలోనే మెగా డీఎస్సీ
- అసెంబ్లీలో మంత్రి లోకేశ్ వెల్లడి
- గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల హయాంలో ఒక్క డీఎస్సీ కూడా విడుదల చేయలేదని విమర్శ

## ఈ డ్యామేజ్ డైవర్షన్ కుట్రలు తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవు: కేటీఆర్



హైదరాబాద్: శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం ప్రమాదానికి కారణం కేసీఆర్ అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైరయ్యారు. ఎస్-ఎల్‌బీసీలో సెంటీమీటర్ సొరంగం తవ్వడం కూడా చేతకాని సీఎం, 12 కిలోమీటర్ల టన్నెల్ పూర్తిచేసిన మిగతా..2లో

## 'టైలరింగ్ శిక్షణ' పథకానికి అర్హులెవరెవరు?




- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓ ప్రత్యేకమైన గిఫ్ట్ అందించేందుకు సిద్ధమయ్యారు.
- ఈసారి లక్ష మందికి పైగా మహిళలకు జీవితాన్ని మార్చే అవకాశాన్ని కల్పించనున్నారు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత తొలిసారి జరుగుతున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓ ప్రత్యేకమైన గిఫ్ట్ అందించేందుకు సిద్ధమయ్యారు.

# జగన్.. పవన్ సమ్మర్ యాక్షన్ ప్లాన్.. ఏపీ రాజకీయాలను మరింత హీటెక్కిస్తారా?

- ఏప్రిల్ లో పార్టీ ప్లీనరీ నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు
- చంద్రబాబు , పవన్ కళ్యాణ్ ఇప్పుడు జగన్ లక్ష్యంగా పావులు కదుపుతున్నారు
- టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి వైఫల్యాలను ఎత్తి చూపేందుకు వ్యూహాత్మకం
- ప్రతిపక్ష నేత జగన్ ప్లాన్ చేసుకుంటుండగా, మరోవైపు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా సమ్మర్ యాక్షన్ ప్లాన్ రెడీ
- ఎన్నికల సమయంలో నడిచిన విధంగానే 2025 సమ్మర్‌లో పొలిటికల్ హీట్ కొనసాగుతుంది



అమరావతి : ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరిగి ఏడాది కావొస్తున్నా.. రాజకీయ వేడి మాత్రం తగ్గడం లేదు. ఒకవైపు కూటమి సర్కార్ ప్రతిపక్ష వైసీపీ నేతలపై కేసులు పెట్టి జైలుకు పంపుతోంది. అయినా.. ఆ పార్టీ నేతలు తగ్గడం లేదు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి వైఫల్యాలను మిగతా..2లో

# పార్టీ మార్పు ఊహాగానాలపై స్పందించిన డీకే శివకుమార్

న్యూఢిల్లీ : పార్టీ మార్పు వార్తలపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి పదవి ఆశించి భంగపడిన ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, త్వరలోనే పార్టీకి రాంరాం చెప్పబోతున్నారన్న ప్రచారం జోరుగా సాగింది. దీనికితోడు, రాహుల్ గాంధీ ఎవరో తనకు తెలియదన్న సద్గురు జగ్గీ వాసుదేవ్‌తో శివరాత్రి ఉత్సవాల్లో వేదిక పంచుకోవడం సొంత పార్టీలోనే విమర్శలకు కారణమైంది. ఈ నేపథ్యంలో ఆయన పార్టీ మారబోతున్నారన్న ప్రచారం ఊపందుకుంది. దీంతో స్పందించిన డీకే.. ఈ వార్తలను కొట్టిపడేశారు. కాంగ్రెస్‌కు తాను నమ్మకమైన కార్యకర్తనని, పార్టీపైనా, గాంధీ కుటుంబంపైనా తనకున్న నిబద్ధతను ఎవరైనా ప్రశ్నిస్తే అది వారి భ్రమే అవుతుందన్నారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాను ఎవరికీ ఎలాంటి షరతులు విధించలేదని, అలాంటి అవసరం కూడా తనకు లేదని డీకే నొక్కి చెప్పారు. కండిషన్లు పెట్టడం, బ్లాక్‌మెయిల్ చేయడం తన రక్తంలోనే లేదన్నారు. కాగా, గత ఎన్నికల్లో కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించిన తర్వాత ముఖ్యమంత్రి విషయంలో సిద్ధరామయ్య, డీకే మధ్య పోటీ నెలకొంది. చివరికి రెండున్నరేళ్ల చొప్పున సీఎం పీఠాన్ని పంచుకునేందుకు సిద్ధరామయ్య, డీకే అంగీకరించినట్టు అప్పట్లో వార్తలొచ్చాయి. ఇప్పటికీ ఈ అంశంపై చర్చ జరుగుతున్నప్పటికీ అధిష్ఠానం నుంచి మాత్రం ఎలాంటి సమాచారం లేకపోవడంతో పార్టీ వీడాలని డీకే నిర్ణయం తీసుకున్నారన్న ప్రచారం జోరుగా సాగింది. ఇప్పుడీ ఊహాగానాలకు శివకుమార్ చెక్ పెట్టారు.

# బళ్ళారిలో బర్డ్ ఫ్లూ భయం: 3 రోజుల్లో 8000 కోళ్లు మృతిబీ మరో 7 వేల కోళ్లను చంపేశారు

మొదటి పేజి తరువాయి

చికెన్ ధరలు తగ్గించినప్పటికీ, ప్రజలు కొనడానికి వెనుకాడుతున్నారు. బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందే భయం ఉన్నందున చికెన్ కొనడానికి వెనుకాడుతున్నారు. ఉత్తర కర్ణాటకలోని అనేక ప్రాంతాల్లో కోళ్లు చనిపోతున్నాయి. బళ్ళారి జిల్లాలో బర్డ్ ఫ్లూ భయం ఎక్కువగా ఉంది. కప్పగల్లు గ్రామంలో ఓ వ్యక్తికి చెందిన 8000 కోళ్లు చనిపోయాయి. ఈ ఘటన తర్వాత అధికారులు అప్రమత్తమయ్యారు. కోళ్ల ఫామ్‌కు వచ్చి అధికారులు పరిశీలించారు. మూడు రోజుల వ్యవధిలో 8000 కోళ్లు చనిపోయినట్టు గుర్తించారు. ఫామ్‌లో మొత్తం 15000 కోళ్లు ఉన్నాయి. వీటిలో 8000 కోళ్లు చనిపోవడంతో మిగిలిన 7000 కోళ్లను ముందు జాగ్రత్తగా చంపేశారు. బలహీనంగా ఉన్న కోళ్లు చనిపోయే దశలో ఉన్నందున జాగ్రత్త చర్యగా వాటిని పూడ్చేసినట్టు స్థానిక వార్తాపత్రికలు నివేదించాయి.

గ్రామమంతా అప్రమత్తం

కోళ్లను నిర్మూలించిన తర్వాత కప్పగల్లు గ్రామంలో కోళ్ల దుకాణాలను మూసివేశారు. బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించి శుభ్రతకు ప్రాధాన్యతనిచ్చారు. గ్రామంలో ఆశా కార్యకర్తలు సర్వే చేసి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఎవరికీ జ్వరం లక్షణాలు కనిపించలేదు. పరీక్ష కోసం పంపిన కోళ్ల నమూనాల నివేదిక, నేడు (సోమవారం) రానుందని అధికారులు తెలిపారు. ఇటీవలే బళ్ళారి జిల్లా సండూరు తాలూకా కురేకుప్ప గ్రామం సమీపంలోని ప్రభుత్వ పౌల్ట్రీ ఫామ్‌లో సుమారు 2100 కోళ్లు బర్డ్ ఫ్లూతో చనిపోయాయి. కేసులు ధృవీకరించిన తర్వాత అధికారులు కురేకుప్ప గ్రామం చుట్టుపక్కల ఒక కిలోమీటర్ దూరాన్ని ప్రమాదకర ప్రాంతంగా గుర్తించారు. అలాగే 10 కిలోమీటర్ల వ్యాప్తిలోని ప్రాంతాన్ని పర్యవేక్షణ ప్రాంతంగా గుర్తించారు.

# ప్రధాని మోదీ మెచ్చిన గిర్ అభయారణ్యం ప్రత్యేకతలివే..

మొదటి పేజి తరువాయి

ప్రధాని మోదీ 'జంగిల్ సఫారీ'కి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇంతకీ గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రత్యేకత ఏమిటి?

ఆసియా సింహాల పరిరక్షణ

గుజరాత్‌లోని జునాగఢ్‌కు 65 కిలోమీటర్ల దూరంలో ఉన్న గిర్ నేషనల్ పార్క్ దేశంలోని ప్రధాన జాతీయ ఉద్యానవనాలలో ఒకటి. ఈ అభయారణ్యం దాదాపు 1412 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. దీనిని 1965లో ఏర్పాటు చేశారు. దాదాపు రెండు శతాబ్దాల పాటు అరణ్యాలలో స్వతంత్రంగా తిరిగిన ఆసియా సింహాల పరిరక్షణకు గిర్ ప్రసిద్ధి చెందింది.

1884 నుంచి గిర్ నేషనల్ పార్క్ అంతరించిపోతున్న ఆసియా సింహాలకు ఏకైక సహజ నివాసంగా ఉంది. ఆసియా సింహాలతో సహా దాదాపు 2,375 విభిన్న వన్యప్రాణుల జాతులకు గిర్ అభయారణ్యం ఆశ్రయం కల్పిస్తున్నది. గిర్ వన్యప్రాణుల అభయారణ్యం అందమైన నల్సరోవర్ సరస్సు సమీపంలో ఉంది. ఆసియా సింహాలు, ఆఫ్రికన్ సింహాలు రెండూ ఒకే జాతికి చెందిన ఉపజాతులు. ఆసియా సింహాలు.. ఆఫ్రికన్ సింహాల నుండి లక్ష సంవత్సరాల క్రితం విడిపోయాయి. ఆసియా సింహాలు ఒకప్పుడు మధ్యప్రాచ్యం నుండి భారతదేశానికి తరలివచ్చాయి. ఇప్పుడు వీటిలో కొన్ని జాతులు మాత్రమే అడవుల్లో మనుగడలో ఉన్నాయి.

'గిర్' చుట్టుపక్కల పర్యాటక ఆకర్షణలు

కమలేశ్వర్ ఆనకట్ట,తులసి శ్యామ్ ఆలయం,గిరిజన స్థావరాలు,ఉపర్కోట్ కోట

సోమనాథ్ ఆలయం,దేవలియా సఫారీ పార్క్‌జంజీర్ జలపాతం

సఫారీ ఎలా చేయాలి?

గిర్ అభయారణ్యంలో సఫారీ చేయాలనుకుంటే ముందుగానే జీప్ సఫారీని ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలి. పార్క్ లోపలికి ప్రవేశించేటప్పుడు ఐడీ ప్రూఫ్‌లను చూపించాలి. జంగిల్ సఫారీ వైపు వెళ్లేటప్పుడు సౌకర్యవంతమైన దుస్తులను ధరించాలి. పార్క్ లోపల ధూమపానం, మద్యపానం నిషేధించారు.

ప్రాజెక్ట్ లయన్

ఆసియాటిక్ సింహాల సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం 'ప్రాజెక్ట్ లయన్' కింద రూ.2,900 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసింది. ప్రస్తుతం గుజరాత్‌లోని తొమ్మిది జిల్లాల్లోని 53 తాలూకాల్లో ఆసియా సింహాలు దాదాపు 30,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నివసిస్తున్నాయని ప్రభుత్వం ప్రకటించింది. జునాగఢ్ జిల్లాలోని న్యూ పిపాల్య వద్ద 20.24 హెక్టార్లకు పైగా భూభాగంలో వన్యప్రాణుల వైద్య నిర్ధారణ, వ్యాధి నివారణ కోసం 'నేషనల్ రెఫరల్ సెంటర్'ను ప్రభుత?ం ఏర్పాటు చేయనుంది.

# మేడిగడ్డ ఎన్డీఎస్ఏ రిపోర్ట్ ఇవ్వాలని కోరాం : ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్: : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ టూర్లో ఉన్న విషయం తెలిసిందే. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు ప్రాజెక్టులపై కేంద్రమంత్రులను కలిసి చర్చించేందుకు, మంత్రి ఉత్తమ్ కుమార్ తో కలిసి సీఎం సోమ వారం ఉదయం ఢిల్లీ చేరుకున్నారు. ఈ నేపథ్యంలో కొద్దిసేపటి క్రితం.. కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ తో సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ సమావేశం అయ్యారు. కృష్ణా నీటి కేటాయింపులు, పలు ప్రాజెక్టుల అను మతులపై కీలకంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ కేంద్రమంత్రితో మాట్లాడుతూ.. కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని వివరించారు. దీనిపై తక్షణమే చర్యలు తీసు కోవాలని పాటిల్ కు విన్నవించారు. సమావేశం అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో బేటీ వివరాలు తెలియ జేశారు. కృష్ణా జలాల్లో కేటాయించిన దానికంటే ఏపీ ఎక్కువ నీరు తీసుకోకుండా చూడాలని కేంద్రానికి వి కేంజ్ఞప్తి చేశామన్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బంకచర్ల పై తమకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నట్టు తెలి పారు. అదేవిధంగా కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటుపై ఎన్డీ ఎస్ఏ రిపోర్టును కూడా త్వరగా అందించాలని కోరామన్నారు. అదేవిధంగా పాలమూరు - రంగారెడ్డి ప్రాజె క్టులకు నీటి కేటాయింపులు పూర్తి చేయాలని కోరినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో వివిధ దశలలో ఉన్న ప్రాజె క్టులకు నిధులు ఇవ్వాలని విన్నవించామని, వీటిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని ఉత్తమ్ వెల్లడించారు.

# త్వరలోనే మెగా డీఎస్సీ : మంత్రి నారా లోకేశ్



అమరావతి : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టుల భర్తీకి త్వరలోనే మెగా డీఎస్సీ ప్రకటిస్తామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అసెంబ్లీలో వెల్లడించారు. వైసీపీ సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ (సంతనూతలపాడు), ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి (రాజంపేట), రేగం మత్స్యలింగం (అరకు), బి. విరూపాక్షి (ఆలూరు) పంపిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ శాసనసభలో సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల హయాంలో ఒక్క డీఎస్సీ కూడా విడుదల చేయలేదని మంత్రి విమర్శించారు. గత 30 ఏళ్లలో టీడీపీ ప్రభుత్వాల హయాంలో 13 డీఎస్సీలను నిర్వహించి, 1,80,272 టీచర్ పోస్టులను భర్తీ చేసిందని గుర్తు చేశారు. ఇక రాష్ట్ర విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌లో 2014-19 మధ్య చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వం 2014,18,19లలో మూడు డీఎస్సీలు నిర్వహించిందన్నారు. తద్వారా 16,701 టీచర్ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి గణాంకాలను మంత్రి లోకేశ్ వివరించారు.

# ఇది మన బెంచ్ మార్క్... తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



గణనీయంగా తగ్గిస్తుందని, భారతదేశ శక్తి పరివర్తనకు కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుందని వివరించారు. తిరుపతిలో ప్రవేశపెట్టిన స్కేలబుల్ మోడల్‌ను ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇంకా దేశవ్యాప్తంగా ఇతర పరిశ్రమల్లోనూ అనుకరించవచ్చని చెప్పారు. వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ఎండీ, చైర్మన్ రాహుల్ ముంజల్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ గ్లోబల్ సీఈవో శ్రీవాత్సన్ అయ్యర్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ ఎండీ ఉజ్వల్ ముంజల్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ సీఈవో కౌసిక్ మన్నా, ఓమ్నియం సీఈవో ఆర్నే బాలంటైన్ పాల్గొన్నారు.

లక్ష్యానికి తొలి అడుగు ఇది

స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనలో పేర్కొన్నట్టుగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఏపీని ప్రపంచ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి ఇది తొలి అడుగు అవుతుందన్నారు. రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 కింద 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని, క్లీన్ ఎనర్జీలో రూ.10 ట్రిలియన్ పెట్టుబడిని సాధిస్తామనే విశ్వాసం ఉందన్నారు. శిలాజ ఇంధనాలపై ఆంధ్రప్రదేశ్ ఆధారపడటం తగ్గించడానికి, 2070 నాటికి భారతదేశం యొక్క నెట్-జీరో లక్ష్యానికి మద్దతు ఇవ్వడానికి, ముడి చమురు దిగుమతులను తగ్గించడానికి, ఇంధన భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు. "గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌తో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ జైత్రయాత్ర మొదలు కావాలని కోరుకుంటున్నాను. రాష్ట్రంలో వాణిజ్యానికి ఉన్న అనుకూల విధానాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి హీరో ఫ్యూచర్ ఎనర్జీస్‌కు సహకారం అందిస్తాయి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

ఎన్నో వనరులు...వినియోగించుకోండి

విస్తారమైన తీరప్రాంతం, లోతైన సముద్ర ఓడరేవులు, బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌తో ఆంధ్రప్రదేశ్... దేశీయ, ప్రపంచ మార్కెట్ అవసరాలను తీర్చడానికి, గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులకు కేంద్రంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ అనువైందని ముఖ్యమంత్రి అన్నారు. రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో రెండు వేల మందికి ఉపాధి కల్పించేలా ప్లాంట్ నెలకొల్పడంతో తిరుపతి, చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు.

ప్రాజెక్టుతో ఎన్నో లాభాలు

రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ద్వారా రెండు వేల మందికి ఉపాధి కలుగుతుంది. ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుంది. దీనిని ఏడాదికి 54 టన్నులకు పెంచుకునే అవకాశం ఉంది. ఏడాదికి 206 టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాల తగ్గింపుతో పాటు, వాతావరణంలోకి ఏడాదికి 190 నుంచి 195 టన్నుల ఆక్సిజన్ విడుదల అవుతుంది. మొత్తమ్మీద 8 శాతం నుంచి 10 శాతం ఉద్గారాల తగ్గింపు సాధ్యమవుతుంది.

# మా నీటి లెక్కలు తేల్చాల్సిందే.. ఏపీ ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



సోమవారం ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో భేటీ అయ్యారు. ఈ భేటీ అనంతరం మీడియా మాట్లాడిన సీఎం.. సాగునీటి ప్రాజెక్టులు, నీటి కేటాయింపులు, నీటి వినియోగంపై కేంద్ర మంత్రితో చర్చించామన్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న ప్రాజెక్టుల అనుమతులు, నీటి కేటాయింపుల అంశాన్ని ప్రధాన ఎజెండాగా మంత్రితో చర్చించామన్నారు. గోదావరి జలాలను మూసీకి అనుసంధానించాలని ఇటీవలే ప్రధాని మోడీని కోరామని, తెలంగాణ ప్రాంతంలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టుల నీటి కేటాయింపులు పూర్తిగా పరిష్కారం కావాలన్నారు. మా ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో నీటి కేటాయింపులు జరిగిన తర్వాతనే వరద జలాల మిగులు లెక్క తేలుతుందన్నారు. అది జరగకుండా శాశ్వతంగా కట్టాల్సిన మా నికర జలాల ప్రాజెక్టులపై ఏపీ ప్రభుత్వం పెడుతున్న అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలన్నారు. మా నికర జలాలపై ఆధారపడి నిర్మిస్తున్న పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, సీతారామ, ఇతర ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపే ఇప్పటి వరకు జరగలేదు. అలాంటప్పుడు సముద్రంలో కలుస్తున్న నీళ్లను మేము వాడుకుంటే అభ్యంతరం ఏంటని ఆంధ్రప్రదేశ్ వాదించడం సరికాదన్నారు. ఆంధ్రప్రదేశ్ మా ప్రాజెక్టులపై ఎందుకు అభ్యంతరం చెబుతోందని ప్రశ్నించారు. తెలంగాణకు నీటి కేటాయింపులు జరిగాక అప్పుడు ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇస్తే దానిపై జీఆర్ఎంబీలో చర్చ చేద్దామన్నారు. బనకచర్లపై ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి డీపీఆర్ రాలేదని కేంద్ర మంత్రి చెప్పారన్నారు.

**మా లెక్క తేలితేనే మీ లెక్క తేలేది:**

ఏపీలో అధికార పక్షం కేంద్రంలోని ఎన్డీయేలో మిత్రపక్షంగా ఉందని తెలంగాణ ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు ఇప్పిచేలా చూడాలన్నారు. మా అనుమరు. మాతులు క్లియర్ అయితే ఏపీ అనుమతులు కూడా క్లియర్ అవుతా యన్నారు. మా ప్రాజెక్టుల విషయం గందరగోళంలో ఉండగా వరద జలాలపై ఏపీలో ప్రాజెక్టులు నిర్మిస్తామంటే కచ్చితంగా తెలంగాణకు అభ్యంతరం ఉంటుందన్నారు. ఈ విషయంలో శషభిషలకు తావులేదని తెలంగాణ ప్రభుత్వానికి స్పష్టత ఉన్నదన్నారు. గోదావరి నదిపై తెలంగాణ నిర్మిస్తున్న ప్రాజెక్టులన్నింటికి అనుమతులు, నీటి కేటాయింపులు వచ్చాక మిగతా వాటిమీద చర్యలు తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ఎస్ఎల్ బీసీ ప్రమాదంపై కేంద్ర మంత్రికి వివరించామన్నారు.

# జగన్.. పవన్ సమ్మర్ యాక్షన్ ప్లాన్.. ఏపీ రాజకీయాలను మరింత హీటెక్కిస్తారా?

మొదటి పేజి తరువాయి

ఎత్తి చూపేందుకు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను తప్పు పట్టినవారిపైనా ప్రభుత్వం కేసులు పెడుతుండడంతో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో ప్రతిపక్ష హోదాపై వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇప్పటికీ పట్టు పడుతున్నారు. ఇక అధికారంలో ఉన్న చంద్రబాబు , పవన్ కళ్యాణ్ ఇప్పుడు జగన్ లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. జగన్ కూడా తగ్గేదే లే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో నడిచిన విధంగానే 2025 సమ్మర్‌లో పొలిటికల్ హీట్ కొనసాగుతుందని తెలుస్తోంది. ఈమేరకు ప్రతిపక్ష నేత జగన్ ప్లాన్ చేసుకుంటుండగా, మరోవైపు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా సమ్మర్ యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకుంటున్నారు. దీంతో ఇద్దరూ ఇప్పుడు ప్రజాక్షేత్రంలోకి రావడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈమేరకు ముహూర్తాలు చూసుకుంటున్నారు.

**మారుతున్న జగన్ డేట్లు..**

జగన్ మొదట డిసెంబర్ లో ప్రజాక్షేత్రంలోకి వస్తానని, పార్లమెంటు నియోజకవర్గాల్లో పర్యటిస్తానని ప్రకటించారు. తర్వాత సంక్రాంతి తర్వాత అని తెలిపారు. మళ్లీ వాయిదా వేశారు. శివరాత్రి తర్వాత అని ప్రకటించారు. ఇప్పుడు కొత్తగా ఉగాది తర్వాత అంటున్నారు. అంటే మార్చి 30న ఉగాది ఉంది. ఏప్రిల్ నుంచి జగన్ జిల్లాల పర్యటన మొదలు పెట్టే అవకాశం ఉంది. అప్పటికి కూటమి ప్రభుత్వం కొలువుదీరి పది నెలలు అవుతుంది. కాబట్టి జగన్ జనంలోకి వస్తే మంచి మైలేజీ వస్తుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పవన్ కూడా..

ఇక జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా జనంలోకి రావడానికి ప్లాన్ చేస్తున్నారు. ఏప్రిల్ లో పార్టీ ప్లీనరీ నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. దీనిపై ఇప్పటికే ప్రచారం మొదలు పెట్టారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా పవన్ టూర్ సాగుతుందని సమాచారం. ఇదే సమయంలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తారని తెలుస్తోంది. ఇక పవన్ టూర్ జగన్ పురిటి గడ్డ కడప లేదా వైసీపీ కంచుకోట రాయలసీమ నుంచే మొదలు పెట్టే ఆలోచనలో ఉన్నాడని సమాచారం.

**శ్రీకాకుళం నుంచి జగన్..**

ఇక జగన్ పర్యటన శ్రీకాకుళం జిల్లా నుంచి మొదలు పెడతారని తెలుస్తోంది. పవన్ పర్యటన అనంతపురం జిల్లా నుంచి ప్రారంభించే అవకాశం ఉంది. ఈ ఇద్దరు నేతలు ఒకేసారి జనంలోకి వస్తే సమ్మర్ మరింత హీటెక్కడం ఖాయం. ఇప్పటికే ఈ సమ్మర్ చాలా హాట్‌గా ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఇప్పుడు జగన్, పవన్.. రాజకీయలను కూడా అదే స్థాయిలో హీటెక్కించే అవకాశం కనిపిస్తోంది.

# జగన్ కు రఘురామ గుడ్ న్యూస్-ఆ హోదా లేకున్నా సీటు..!

మొదటి పేజి తరువాయి

విపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామని, లేకుంటే బాయ్ కాట్ చేసి వెళ్లిపోతామని వైసీపీ ఎమ్మెల్యేలు తేల్చిచెప్పేస్తున్నారు. తాజాగా బడ్జెట్ సమావేశాల తొలిరోజు గవర్నర్ ప్రసంగం రోజు హాజరైనా జగన్ కు విపక్ష హోదా ఇవ్వనందుకు నిరసనగా బాయ్ కాట్ చేసేశారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కీలక నిర్ణయం తీసుకున్నారు. శాసనసభలో సీఎం, డిప్యూటీ సీఎం సహా ఇతర ఎమ్మెల్యేలు, మంత్రులు ఇలా అంతా ఎక్కడెక్కడ కూర్చోవాలో సీట్లను ఖరారు చేశారు. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం లకు సాధారణంగా ట్రెజరీ బెంచ్ లో ఇచ్చే ముందు వరుస సీట్లను కేటాయించారు. అలాగే మంత్రులకు కూడా ముందు వరుసతో మొదలుపెట్టి సీట్లను కేటాయించారు. ఆ తర్వాత ఎమ్మెల్యేలకు సీట్లు దక్కాయి. అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు కేటాయించిన సీట్లలో సీనియార్టీ ప్రకారం కింద నుంచి పైకి వెళ్లారు. సీఎం, మంత్రుల తర్వాత వెనుక వరుసల్లో ఎమ్మెల్యేల సీనియార్టీ అధారంగా సీట్లు దక్కాయి. అయితే ఇదే క్రమంలో విపక్ష నేత హోదా కోసం పోరాడుతున్న వైఎస్ జగన్ కు సైతం ముందు వరుసలో సీటును రఘురామ కేటాయించారు. విపక్ష ఎమ్మెల్యేలుకు కూర్చొనే వైపు ముందు వరుసలో జగన్ కు సీటు ఇచ్చారు. దీంతో విపక్ష నేత హోదా దక్కకపోయినా ఆయన కూర్చొనే సీటు మాత్రం జగన్ కు దక్కినట్లయింది. ఇకపై అసెంబ్లీ సమావేశాల్లో ఈ సీట్ల ప్రకారమే సభ్యులు కూర్చోవాల్సి ఉంటుంది.

# డ్యామేజ్ డైవర్షన్ కుట్రలు తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవు: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్‌పై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి, నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదేనని చెప్పారు. మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లయితే, 2005-2014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే అన్నారు. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్‌బీసీ పనులకు రూ.3300 కోట్ల ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవాచేశారు. గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడున్నరేండ్లలోనే 203 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వినా, ఎస్ఎల్‌బీసీ వంటి దారుణ సంఘటన జరిగిన దాఖలా లేవని వెల్లడించారు. రైతులకు నీళ్లిచ్చే ప్రాజెక్టులు కాకుండా.. గల్లీ నుంచి ఢిల్లీదాకా కమీషన్లిచ్చే ప్రాజెక్టులు చేపట్టి వాటిని అర్ధాంతరంగా గాలికి వదిలేసే నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. చేసిన తప్పును ఒప్పుకోవడం తప్ప ముఖ్యమంత్రి ముందు మరో మార్గం లేదని చెప్పారు. ఈ డ్యామేజ్ డైవర్షన్ కుట్రలు చైతన్యవంతమైన తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవని ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.

# 'టైలరింగ్ శిక్షణ' పథకానికి అర్హులెవరెవరు?

మొదటి పేజి తరువాయి

మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఇప్పటికే అనేక పథకాలను అమలు చేస్తూ వస్తున్న ఆయన, ఈసారి లక్ష మందికి పైగా మహిళలకు జీవితాన్ని మార్చే అవకాశాన్ని కల్పించనున్నారు. ఈ పథకం ద్వారా వారికి టైలరింగ్ శిక్షణ అందించి, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ప్రభుత్వం పెద్దఎత్తున ప్రయత్నిస్తోంది.

టైలరింగ్ శిక్షణతో స్వయం సమృద్ధికి మార్గం

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న ఈ కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ పథకంలో భాగంగా మొత్తం 1,02,832 మంది మహిళలు టైలరింగ్ శిక్షణ పొందనున్నారు. 90 రోజుల పాటు కొనసాగనున్న ఈ శిక్షణా కార్యక్రమంలో మహిళలకు ప్రామాణికమైన కోర్సులను అందించడంతో పాటు, ఆర్థిక సహాయాన్ని కూడా ప్రభుత్వం అందించనుంది. శిక్షణ పూర్తయిన తర్వాత ఈ మహిళలకు ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు అదనపు చేయూతనూ ప్రభుత్వం అందించనుంది.

పథకానికి అర్హులెవరెవరు?

ఈ శిక్షణా కార్యక్రమానికి బీసీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు , కాపు సామాజిక వర్గాలకు చెందిన మహిళలు అర్హులుగా ప్రభుత్వం ప్రకటించింది. వీరికి అవసరమైన నిధులను బీసీ, ఈబీసీ, కాపు కార్పొరేషన్ల ద్వారా సమకూర్చనున్నారు. ఆసక్తి గల మహిళలు గ్రామ, వార్డు సచివాలయాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం, 70% హాజరు పూర్తిచేసిన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను కూడా అందించనుంది.

మహిళా సాధికారత కోసం కీలక ముందడుగు

ఈ పథకం ద్వారా లక్ష మందికి పైగా మహిళలకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు, వారి కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వం కూడా లభించనుంది. స్వయం ఉపాధిని పెంచేందుకు ఈ పథకం ముఖ్యమైన పాత్ర పోషించనుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల మహిళలకు ఇది ఒక గొప్ప అవకాశంగా మారనుంది. మహిళా సాధికారత కోసం చంద్రబాబు సర్కారు తీసుకున్న ఈ నిర్ణయం సత్ఫలితాలను ఇచ్చేలా కనిపిస్తోంది.

# పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి: మంత్రి లోకేశ్

మొదటి పేజి తరువాయి



అదితి గజపతిరాజు (విజయనగరం), మిరియాల శిరీష దేవి (రంపచోడవరం), బండారు శ్రావణి శ్రీ (శింగనమల), పల్లె సింధూర రెడ్డి (పుట్టపర్తి) అడిగిన ప్రశ్నకు శాసనసభలో మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు. ఇటీవల మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో పాఠశాలల్లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్, అవుట్ కమ్స్ పై స్టార్ రేటింగ్ ఇచ్చామని గుర్తు చేశారు. కనీస మౌలిక సదుపాయాలు లేని 1, 2 స్టార్ రేటింగ్ పాఠశాలలల్లో లీక్ ప్రూఫ్ భవనాలు, బెంచీలు, టాయ్ లెట్లు, తాగునీరు వంటి కనీస మౌలిక సదుపాయాలపై దృష్టిపెట్టామన్నారు. ఇందులో భాగంగానే ఈరోజు శాసనసభ్యులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం 117 జీఓతో నిరుపేద పిల్లలకు విద్యను దూరం చేసిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ నిర్వాకంతో ప్రభుత్వ స్కూళ్లలో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారని మంత్రి మండిపడ్డారు. 117 జీఓకు ప్రత్యామ్నాయంపై ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చిస్తున్నట్లు తెలిపారు. నాడు-నేడులో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులకు సంబంధించి వివరాలు సేకరించి, వాటిని పూర్తిచేస్తామన్నారు. జీఓ 117 ప్రత్యామ్నయంపై చర్చించిన తర్వాత టీచర్ ట్రాన్స్ ఫర్స్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ బిల్డ్ చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం చేపట్టిన నాడు-నేడు పనులపై అనేక ఆరోపణలు వచ్చాయని, 117 జీఓ కారణంగా పనులు ప్రారంభించిన కొన్ని పాఠశాలలు మూతపడ్డాయని గుర్తు చేశారు. నాడు-నేడు అవకతవకలపై నివేదిక తెప్పించుకుని, సభ్యులతో చర్చించిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో 80 పాఠశాలల్లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అవసరం ఉందన్నారు. ఇక్కడ ప్రత్యేక పథకం ద్వారా మౌలిక సదుపాయాలు పూర్తిచేస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. కేజీబీవీలకి సంబంధించి వంద శాతం ప్రహరీగోడలను ఈ సంవత్సరం డిసెంబర్ లోగా పూర్తి చేస్తామన్నారు. రాబోయే 3నెలల్లో సీసీ టీవీ, లైటింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వంతో పాటు సభ్యులంతా భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. పాఠశాలలకు స్టార్ రేటింగ్‌తో పాటు లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) ప్రోగ్రామ్ లో సంస్కరణలు తెస్తున్నామన్నారు. సభ్యులు వారి నియోజకవర్గాల్లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద నిధులు సమీకరించుకొని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషిచేసి, స్టార్ రేటింగ్ మెరుగుపరచాలని తెలిపారు. అందరూ కలసికట్టుగా ప్రహరీగోడలు, బేసిక్ ఇన్ ఫ్రాకు చొరవ చూపాలని మంత్రి అన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వ స్కూళ్లలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి లోకేశ్ చెప్పారు. డ్రగ్స్ నివారణకు చేపడుతున్న చర్యలపై మంత్రి సమాధానమిస్తూ... డ్రగ్స్ వద్దు బ్రో అనే క్యాంపెయిన్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గంజాయి కారణంగా ఒక తరం ఎలా నాశనమవుతుందో తెలియజెప్పి, విద్యార్థుల్లో చైతన్యం కలిగించేందుకు ప్రతి పాఠశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటిని రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కాలేజీల్లో ఏర్పాటు చేస్తామని తెలిపారు. పదోతరగతి, ఇంటర్ పరీక్షల తర్వాత ఈ క్లబ్బులను యాక్టివేట్ చేస్తామని మంత్రి లోకేశ్ వివరించారు.

## అకాల మరణం చెందిన కారం రామయ్య వైఫ్ ఆఫ్ జోగమ్మ కు నల్లకుంట యూత్ తరపున ఆర్థిక సహాయం



ఎటపాక ( జనం రిపోర్టర్ ) : అల్లూరి సీతారామరాజు జిల్లా ,ఎటపాక మండలం.నల్లకుంట గ్రామ పంచాయితీ నల్లకుంట గ్రామంలోమరణించిన కారం రామయ్య జోగమ్మ కుటుంబానికి నల్లకుంట యూత్ తరపున ఆర్థిక సహాయం చేసిన కొమరం నాగేశ్వరరావు, సున్నం కన్నయ్య, గుండె రామయ్య, తెల్లం చిన్న నారాయణ,ముత్తయ్య, సుబ్బయ్య ,మహేష్ ,ప్రసాదు ,వీరభద్రం, బాలు ,శ్రీను ,లక్ష్మయ్య ,దుర్గారావు, హిరమయ్య, సత్యనారాయణ, రాజారావు ,రాకేష్ ,చందు, వైక వెంకయ్య, నల్లకుంటప్రజలు అందరు సమక్షంలో ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



శింగనమల నియోజకవర్గము ( జనం రిపోర్టర్ ) : గార్లదిన్నె మండలం, మర్తాడు గ్రామస్తులు కూడేరు వద్ద జరిగిన ఆటో–కారు ప్రమాదంలో నలుగురి మృతి చాలా బాధాకరమని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ఈ ఘటన చాలా తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, ఆదుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ తరచుగా రోడ్డు ప్రమాదాలు జరగడం, క్షణాల్లో ప్రాణాలు గాల్లో కలిసిపోతుండడం చాలా ఆందోళన కలుగుతుందన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల్లో అతివేగమే కారణమని తెలుస్తుందన్నారు. ఈ విషయం పట్ల ద్విచక్ర వాహనదారుల నుంచి ఆటోలు, ఐచర్ వ్యాన్లు, పెద్ద వాహనాలు, తదితర వాహనాల డ్రైవర్లు ప్రభుత్వం, పోలీసులు పేర్కొన్న సూచనలను పాటించి, ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.

## ఆత్మకూరులో రెండు ఎస్సి రిజర్వుడు వార్డు కౌన్సిలర్ల సీట్లను కేటాయించాలి

### పట్టణంలో సంతకాల సేకరణ చేపట్టిన దళితులు



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో దళితుల జనాభా 2011 జనాభా లెక్కల ప్రకారం 1500 జనాభా ఉందని, జనగణన జరిగి 14 సంవత్సరాలు పూర్తి అయ్యిందని ఇప్పుడు సుమారు 2000 పైన దళితుల జనాభా లెక్కల మున్సిపాలిటీ కేంద్రంలో జనాభా దామాష ప్రకారం దళితులకు ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో రెండు ఎస్సీ రిజర్వుడు వార్డు కౌన్సిలర్ సీట్లు కేటాయించాలని దళిత నాయకులు కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. దళితులకు రెండు వార్డు కౌన్సిలర్ సీట్లు కేటాయించాలని సోమవారం పట్టణంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ పట్టణంలో ఒక్క వార్డు కౌన్సిల్ సీటు కూడా లేకపోవడం వల్ల దళితులకు చాలా అన్యాయం జరుగుతుందని ఆరోపించారు ఇప్పటికైనా ప్రభుత్వం ముందు రాబోవు మున్సిపల్ ఎలక్షన్లలో జనాభా దామాషా ప్రకారం ఆత్మకూర్ మున్సిపాలిటీ పట్టణంలో మాకు రెండు ఎస్సీ రిజర్వ్ వార్డ్ కౌన్సిలర్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే దళితులు అత్యధికంగా ఉన్న ఐదో వార్డును ఎస్సీ రిజర్వుడు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆత్మకూరు గ్రామపంచాయతీ అయినప్పటి నుండి ఇప్పటివరకు ఆత్మకూర్ మున్సిపాలిటీ అయిన తర్వాత కూడా సర్పంచ్ ఎస్సీ రిజర్వ్ రాలేదు. ఇప్పుడు మున్సిపాలిటీ అయిన తర్వాత కూడా మున్సిపాలిటీ చైర్మన్ ఎస్సీ రిజర్వుడు రాలేదు. ఇక ముందైన రాబోవు మున్సిపాలిటీ ఎలక్షన్లలో మున్సిపల్ చైర్మన్ ఎస్సి రిజర్వ్ చేయాలని ఈ సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని కృష్ణ అన్నారు.

## ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని మున్సిపల్ కార్యాలయం ముందు యువకుడి నిరసన




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని గ్రామ కంఠానికి చెందిన కందకం లోని భూమి కబ్జాకు గురికాకుండా కాపాడాలని అమరచింతకు చెందిన రాజు అనే యువకుడు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్లకార్డుతో వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యువకుడు రాజు విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ కోట్ల రూపాయల విలువైన భూమి కబ్జాకు గురవుతున్న నేపథ్యంలో గత కమిషనర్ హయాంలో ఫిర్యాదు చేయగా కలెక్టర్ స్పందించి ఆ భూమి ప్రభుత్వాన్నిదని అక్కడ సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశాలు వచ్చిన ఇప్పటివరకు అక్కడ సూచిక బోర్డు ఏర్పాటు చేయలేదని రాజు ఆరోపించారు. దీనికి సంబంధించి పలుమార్లు కమిషనర్లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా ఉండడం విచారకరమన్నారు. ఇటీవలే కమిషనర్ గా వచ్చిన రవి బాబుకు ఈ సమస్యపై తాను వినతిపత్రం అందించానని తెలిపారు. కమిషనర్ స్పందించి సూచిక బోర్డు ఏర్పాటు చేయని పక్షంలో ఇక్కడ నిరాహార దీక్ష చేపడతానని రాజు హెచ్చరించారు.




## వీణాధరి విద్యార్థులకు ఆశీర్వాద కార్యక్రమం

## విద్యార్థులు ఒత్తిడిని అధిగమిస్తేనే విజయాలను సాధిస్తారు

## కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆశీర్వాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ భాష్యం నవ్య కుమార్ విద్యార్థులను వేదమంత్రాలతో ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా, ఇష్టంగా చదువుకున్నప్పుడే విజయం బానిసవుతుందని అన్నారు. గురువులను, పెద్దలను గౌరవించాలని సూచించారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షల భయాన్ని వీడి విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు, ఆంజనేయులు, రాజమౌళి, చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, వనజ, సత్యనారాయణ రెడ్డి, దివ్య, సరిత, శ్రీనివాస్, దీపిక, సాహితీ, సౌమ్య, తేజ, సువర్ణ, లాస్య, మరియు పలువురు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బీఎస్సీ చదివి..సొంత వ్యాపారం వైపు కదిలి

### ఫార్మా కంపెనీలో ఉద్యోగం వదిలి...వ్యాపారం వైపు ముగ్గుచూపి ...!

### వివిధ రకాల కాఫీ రుచులు పంచుతూ..వ్యాపారంలో మేటిగా నిలుస్తూ...!

### నేటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్న బీఎస్సీ పట్టాదారుడు...

### మిస్టర్ చాయ్ వాలా గణేష్...!






వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ ( జనం రిపోర్టర్ ) : బాగా చదువుకుని మంచి ఉద్యోగం సంపాదించి కుటుంబంతో హ్యాపీగా సెటిల్ అవ్వాలి. ఈ విషయాన్ని ప్రతి యువకుడు అనుకుంటూ ఉంటారు. మంచి ఉద్యోగం సాధిస్తే లైఫ్ సెట్ అయినట్లే భావిస్తారు. అయితే కొందరు నలుగురు నడిచే బాటలో నడవకుండా కొత్తగా ట్రై చేసి సక్సెస్ అవుతూ ఉంటారు.ఇలా సక్సెస్ అయిన యువకుడే మిస్టర్ గణేష్ ఆ యువకుడి గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. గణేష్ అనే యువకుడు బీఎస్సీ చదివాడు..ఈస్ట్ ఫార్మా కంపెనీలో పర్మినెంట్ ఉద్యోగం వదిలి ఇంటికి పరిమితమయ్యాడు.ఉన్నత చదువు చదివానని ఏనాడూ గొప్పలకు పోలేదు. సొంత వ్యాపారం వైపు మొగ్గు చూపాడు.వివిధ రకాల చాయ్ రుచులు పంచుతూ వ్యాపారం చేస్తూ కుటుంబానికి చేదోడుగా ఉంటూనే ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాడు.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట మండలం ఆర్కతల గ్రామానికి చెందిన తలారి గణేష్ వికారాబాద్ లోని తక్షశిల కళాశాలలో బీఎస్సీ చదువుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇటు ఈస్ట్ ఫార్మా కంపెనీలో పనిచేశాడు.2023 ఉద్యోగం పర్మనెంట్ అయినా కూడా ఇంకా తనలో ఉన్న ప్రతిభను ప్రైవేట్ వ్యాపార పరంగా రాణించాలని కుతూహలంతో ఇంటికి తిరిగి వచ్చాడు.వ్యవసాయం కుటుంబ నేపథ్యం కావడంతో తనకు ఇష్టమైన మిస్టర్ చాయ్ వ్యాపారాన్ని కొనసాగించాడు. ఉన్నత చదువులు చదివమన్న భావనతో చాలా మంది యువకులు పనిచేయకుండా కాలక్షేపం చేస్తున్న నేటి రోజుల్లో బీఎస్సీ మ్యాస్ వంటి ఉన్నత చదువు చదివిన గణేష్ అనే యువకుడు తపన ఉంటే ఏదైనా చేయవచ్చని సంకల్పంతో ప్రైవేట్ వ్యాపారాన్ని ఎంచుకొని ఆదర్శంగా నిలుస్తున్నాడు.

### చిన్నతనం నుంచే సొంత బిజినెస్ లో రాణించాలని ఆశ...

### తలారి గణేష్ -నవాబ్ పేట్ మండలం.ఆర్కతల గ్రామం

చదువుతోపాటు ఈస్ట్ ఫార్మా కంపెనీలో ఉద్యోగిగా చేరా.తన ప్రతిభకు మంచి హెూదా ఉద్యోగంలో చేరిన కూడా ఈ ఉద్యోగం సంతృప్తిని ఇవ్వలేదు.కారణం నాకు సొంత బిజినెస్ పై ఉన్నటువంటి మక్కువే. ఇలా అన్న అభిరుచులను గుర్తించిన స్నేహితులు కుటుంబీకులు ఆ దిశగా ప్రోత్సహించారు.దీంతో ఉద్యోగాన్ని వదిలి "మిస్టర్ చాయ్"అనే సొంత వ్యాపార బిజినెస్ ప్రారంభించాను. మొదట్లో వ్యాపారంలో కొంచెం ఇబ్బందిగా ఉన్నా కూడా c

### ఇప్పుడు బాగానే ఉందని మిస్టర్ చాయ్ వాలా గణేష్

చెప్పారు.మిస్టేక్ చాయ్ కొత్త కొత్త రుచులను చాయ్ ప్రియులకు పంచుతూ ఒక కొత్త ప్రణాళికను ఎంచుకున్నానని అన్నారు.ప్రైవేట్ సంస్థలో పని చేయడం కంటే ఇంటి వద్దే ఉంటూ తల్లిదండ్రులను చూసుకుంటూ సొంత వ్యాపారంలో రాణించడం సంతోషాన్నిస్తుందని చెప్పారు.1 వికారాబాద్ 011 వికారాబాద్ 021 వికారాబాద్ 031 వికారాబాద్ 041 వికారాబాద్ 05

## ప్రభుత్వ భూమి కబ్జా అవుతున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులు

### బాబ కాలనీ లో రోడ్డుపై నిర్మించిన అక్రమ కట్టడాన్ని వెంటనే కూల్చివేయాలి.

### నిరవధికంగా సాగుతున్న సిపిఐ ఆందోళన.




ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఆత్మకూర్ మున్సిపల్ కేంద్రంలో అక్రమ స్థలాలు నిర్మిస్తూ ప్రభుత్వ విలువైన భూములను రోడ్లను కబ్జాలకు గురి చేస్తున్న అక్రమార్కులపై భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ శాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మోష ఆరోపించారు.ఆత్మకూరు పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు గత ఐదు రోజులుగా జరుగుతున్న సిపిఐ నిరసన నిరవధికంగా సోమవారం కూడా కొనసాగింది. ఈ ఆందోళన శిబిరంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కె. మోష మాట్లాడుతూ ఆత్మకూరులోని హెచ్.పి బంక్ ముందుగల మూలమళ్ళకు వెళ్లే వైరోడ్ జంక్షన్ వద్ద అక్రమంగా, చట్ట విరుద్ధంగా నిర్మించిన ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాన్ని తక్షణమే కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఆత్మకూరులో వెలసిన అనేక వెంచర్లలో చట్టబద్ధంగా ప్రజలకు చెందాల్సిన 10% భూమి కి సంబంధించిన పూర్తి వివరాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి వివరాలు తెలపాలని కోరారు. దీనితోపాటు ఆత్మకూరులో ఉన్న వెంచర్లకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నామని దీని వివరాలను ప్రజల ముందు ఉంచుతామని తెలిపారు. బాబా కాలనీలో రోడ్డుపై బంగారు శీను అక్రమంగా వ్యాపార సముదాయం నిర్మాణం చేస్తున్నారని ఇంత బహిరంగంగా ఆక్రమణలు జరుగుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని నిరవధికంగా ఉధృతంగా ఆందోళనలు జరుగుతున్న చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావు ఇస్తుందని మండిపడ్డారు. అక్రమార్కులపై చర్యలు తీసుకునే వరకు పోరు ఆపేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఏ. భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ కార్యదర్శి, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి గీతమ్మ, బాలస్వామి,అంజి ,రాజు, సౌలు, భీమన్న, శేఖర్,చెన్నప్ప, గోవర్ధన్, రంగన్న, రాములు వినోదు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ సమస్యలపై సర్వేలు ప్రారంభం



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : సిపిఎం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలపై మార్చి 1 నుండి చివరి వరకు ప్రజా సమస్యలపై సర్వేలు సందర్భంగా సోమవారం అమరచింత మండలంలోని పామ్ రెడ్డి పల్లి గ్రామంలో ప్రజా సమస్యలపై సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ మండల నాయకులు బి వెంకటేష్ ఎస్ అజయ్ మాట్లాడుతూ గ్రామంలో స్కూల్ గ్రౌండ్ లో ఉన్న వాటర్ ట్యాంక్ శిథిలవస్థకు చేరిందని నూతన వాటర్ ట్యాంక్ ను నిర్మించి గ్రామంలో ప్రజలకు మంచినీరు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని అధికారులను కోరారు.అలాగే గ్రామంలో సిసి రోడ్ల సమస్య ఉంది రోడ్లు డ్రైనేజీలు లేక ప్రజలు నడిచే బాటలో మురుగునీరులు చేరి ప్రజలకు అనారోగ్యాలకు దారితీస్తుంది అదేవిధంగా గుడి నుండి నర్వా వెళ్లే దారికి రోడ్డు వేసి ప్రజలకు రవాణా సౌకర్యం ఉండేవిధంగా చూడాలని రోడ్డు కొంత కబ్జాకు గురి అయిందని ప్రభుత్వ ఆఫీసర్లు కబ్జా నుండి రోడ్డును రక్షించాలని గ్రామంలో వృద్ధులు వితంతువులకు ప్రభుత్వం అందించే పెన్షన్లు అమరచింత పోస్ట్ ఆఫీస్ దగ్గర ఇస్తున్నారు రావడానికి ప్రజ లు ఇబ్బంది పడుతున్నారు కనుక వృద్ధులను దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ దగ్గరనే పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతనంగా నిర్మాణము అవుతున్న ఇందిరమ్మ కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజీ సౌకర్యం వీధిలైట్లు వేసి ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా చూడాలని ఈ సమస్యలపై మార్చి 6 తేదీన గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు శంకర్ మహేష్ గ్రామ కార్యదర్శి మోహన్ రాజు అంజిరెడ్డి అశోక్ మహేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మసీదుల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టండి.




పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : పొన్నూరు పట్టణంలోని అన్ని మసీదుల ప్రాంతాలలో సిబ్బంది విధిగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు పేర్కొన్నారు. సోమవారం దఫ్ పేట, ఇటికంపాడు రోడ్డు ,ఎస్వీపి రోడ్డులోని ప్రధాన మసీదులు వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలను తనిఖీ చేశారు. రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సమాజానికి ఎటువంటి అసౌకర్యము కలగకుండా పారిశుద్ధ్యం నిర్వహించాలని సూచించారు.సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భాగస్వామ్యంతో వెలుగొందిన మానవత్వం: కేకే రాజు గారి జ్ఞాపకార్థం నిరుపేదలకు ఆహార పంపిణీ



పొదిలి ( జనం రిపోర్టర్ ) : మానవత్వం అనేది మనిషి గుండె చప్పుడు. ఒకరి బాధను మరొకరు గుర్తించి, సహాయహస్తం అందించగలగడం నిజమైన సేవా ధర్మం. అలాంటి మహదుద్దేశంతో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న "మేము సైతం" కార్యక్రమంలో భాగంగా ఎంతో మంది నిరుపేదలకు భోజనం అందజేయడం జరుగుతోంది. ఇదే క్రమంలో, పల్నాడు జిల్లా నరసరావుపేట పక్కన ఉన్న రాయపాడు గ్రామానికి చెందిన శ్రీ కేకే రాజు గారు జ్ఞాపకార్థంగా, వారి కుమార్తె శ్రీమతి చిగురుపాటి విజయరాణి గారు నలుగురు నిరుపేదలకు ఆహారం అందించాలని సంకల్పించారు. ఈ ఉద్దేశాన్ని ఇంకా విస్తరించి, ప్రకాశం జిల్లా పొదిలి రాజీవ్ నగర్ కాలనీలోని నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి వృద్ధాశ్రమం లో నివసిస్తున్న ఐదుగురు వృద్ధులకు మంచి భోజనం అందజేయడం జరిగింది.సేవా కార్యక్రమంలో మానవీయ స్పర్శ ఈ కార్యక్రమంలో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఫౌండర్ నరసింహారావు గారు, ఆంజనేయులు గారు, రాధ గారు, బ్రహ్మారెడ్డి గారు, మరియు ఇతర సేవా మిత్రులు పాల్గొన్నారు. అందరికీ భోజనం అందించిన తరువాత వృద్ధులు హృదయపూర్వకంగా సంతోషం వ్యక్తం చేశారు. కేకే రాజు గారి కుటుంబ సభ్యులు సతత సుఖసంతోషాలతో ఉండాలని, వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు కలగాలని అభిలషిస్తూ నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి వృద్ధులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆన లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు ...

### విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ

### భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపెల్లి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అమలు...

### మధ్యాహ్న భోజనం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన విద్యాశాఖ కార్యదర్శి...




రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 03. ఆన లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ , విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డి తో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపు పై, జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ, ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్ లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు




చెల్లించేందుకు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ముందస్తుగా భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్ లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు .పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చెల్లింపులు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



# వివాహేతర సంబంధం.. ప్రియుడే యముడయ్యాడు!

## భర్తలేని టైమ్‌లో ఇంటికొచ్చి ప్రాణాలు తీసిన ప్రియుడు

**ఈ మధ్య కాలంలో వివాహేతర సంబంధాలు చాలా ఎక్కువ అయిపోతున్నాయి. వాటి కారణంగా పచ్చటి కాపురాల్లో చిచ్చులే కాకుండా కొన్ని సార్లు జీవితాలే బలవుతున్నాయి.తాజాగా వివాహేతర సంబంధం ఓ మహిళ ప్రాణాలు తీసింది. చక్కగా భర్త, పిల్లలు ఉన్న ఆమె జీవితంలోకి స్నేహం పేరుతో ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత వివాహేతర సంబంధంగా మారి.. చివరి ఆమె ప్రాణాలు తీసే కాల యముడు కూడా అతనే అయ్యాడు.అన్యాయంగా మహిళను చంపి హంతకుడిగా మారాడు**

**విజయవాడ నిడమనూరు కావ్య రెయిన్‌బో హాస్పిటల్ లో గతంలో ఆయా గా పని చేసింది.**



( జనం రిపోర్టర్ ) : సమయంలోనే నిడమానూరుకు చెందిన వాసు అనే వ్యక్తితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త స్నేహంగా, ఆ తర్వాత ప్రేమగా మారింది. తరువాత కొంతకాలం ఫోన్లో మాట్లాడుకుంటూ అప్పుడప్పుడు కలుస్తుండేవారు. ఈ విషయం కావ్య భర్త ప్రకాష్‌కు తెలిసిందే. భార్య చేస్తున్న ఈ పనికి ఎంతో బాధపడిన ప్రకాష్.. ఇలా చేయడం సరికాదని, ఇకనైనా మంచిగా ఉండాలంటూ ఆమెను మందలించి, ఆ హాస్పిటల్లో ఆయా ఉద్యోగం మాన్పించి ఇంటి వద్దే ఉంచాడు. కొన్ని రోజులు బాగానే ఉన్నా.. మళ్లీ ప్రియుడు వాసు తరచూ ఫోన్లు చేస్తూ.. తనతో ఫోన్లో మాట్లాడాలని, వివాహేతర బంధం కొనసాగించాలని ఒత్తిడి తెచ్చాడు.అయితే భర్త భయంతో ఆమె వాసును దూరం పెట్టడంతో ఈ విషయంలో తీవ్రంగా ఆగ్రహించిన వాసు అనేకు మార్లు నాతో ఫోన్ మాట్లాడమని లేకుంటే చంపేస్తానని బెదిరించాడు. ఇక చివరికి ఆదివారం అంటే మార్చ్ 2, 2025 తెల్లవారు జామున ప్రకాష్ ఇంట్లో లేని సమయంలో కావ్య ఇంటికి వెళ్లాడు వాసు. నీతో కాస్త ఏకాంతంగా మాట్లాడలని, ఆమెను బెడ్‌రూమ్‌లోకి తీసుకెళ్లాడు. ఆ తర్వాత కొద్ది సేపటికి ఏమైందో ఏమో కానీ, ఆమె మెడకు చున్నీతో గట్టిగా బిగించి, చంపేశాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటనపై మృతురాలి భర్త ప్రకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# చిరంజీవి హిరణ్య వర్ధన్

## పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు అన్నదానం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొండుకుదురు వాస్తవ్యులు శ్రీ గుర్రాల అయ్యప్ప గారు శ్రీమతి సంధ్య గారు వారి కుమారుడు చిరంజీవి హిరణ్య వర్ధన్ పుట్టినరోజు సందర్భంగా, ఒక మంచి సంకల్పంతో నిరుపేదలకు భోజనం అందించాలని నిర్ణయించారు. ఈ సేవా కార్యక్రమాన్ని హెూప్స్ ఫౌండేషన్ ద్వారా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ మరియు నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి వృద్ధాశ్రమంలో భోజనం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహ, ఆంజనేయులు, రాధ మరియు హెూప్స్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. సర్వజన సేవయే పరమోధర్మం అన్న సూక్తిని నిజం చేస్తూ, పుట్టినరోజును సేవా కార్యక్రమంగా మలచుకున్న హిరణ్య వర్ధన్ కుటుంబానికి అభినందనలు. ఈ సహాయ కార్యక్రమాలు మరింత విస్తరించాలనే ఆశతో, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై

## అనుచిత వాక్యాలు వ్యాల్ల హరీష్ రెడ్డి మానుకోవాలి....

- మాజీ ఎంపీపీ గంగాధర్ రమేష్ గౌడ్...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం: మార్చి 03. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం జయ్యారం గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మాజీ ఎంపీపీ గంగ దారి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గంగాధర్ రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రతిరోజు సోషల్ మీడియా ద్వారా అనుచిత వాక్యాలు, ఆరోపణలు చేస్తున్న వ్యాల్లా హరీష్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని, లేనిచో పాలకుర్తి మండల కాంగ్రెస్ నాయకులు వారికి తగిన బుద్ధి చెప్తారని తెలపడం జరిగింది.అలాగే వ్యాల్ల హరీష్ రెడ్డి విదేశాలలో ఉంటూ విలాసవంతమైన జీవితం అనుభవిస్తున్న హరీష్ రెడ్డి రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ అతని సతీమణి మనల్ని ఠాగూర్ ను విమర్శించే నైతిక హక్కు హరీష్ రెడ్డికి లేదని, గత బి ఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకుర్తి ఎంపీపీగా పదవి అనుభవించిన నీ తల్లి పాలకుర్తి మండలం లో తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని వారు విమర్శించారు. అనునిత్యం రామగుండం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎల్లవేళలా ప్రభుత్వం నుండి వచ్చే అటువంటి నిధులు గాని, వారి సొంత ఖర్చుల ద్వారా పెట్టే అటువంటి పెట్టుబడి గాని పాలకుర్తి మండలం లోని ప్రజలకు రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ కుటుంబం ఎప్పుడు అందుబాటులో ఉంటుందని, ఆపదలో ఆదుకుంటుందని. ఇలాంటి మా రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ పై, కాంగ్రెస్ ప్రభుత్వం పై మరోసారి దిగజారుడు వాక్యాలు చేస్తే సహించేది లేదని పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన హెచ్చరించడం జరుగుతుందని మాజీ ఎంపీపీ గంగ దారి రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగాధర్ రమేష్ గౌడ్, కుక్కల గూడూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మేడం బాపు, గుడిపల్లి గ్రామ అధ్యక్షులు కొప్పు ప్రసాద్ , జయరాం గ్రామ అధ్యక్షులు భూషణ వేణి తిరుపతి, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదవానికి సొంతింటి కల సాకారం



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : అర్హత కలిగిన ప్రతి పేదవానికి సొంతింటి కల సాకారం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శాసనమండలి సమావేశాల్లో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీపై వైసీపీ ఎమ్మెల్సీలు రాజశేఖర్, హనుమంతురావు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. అందరికీ ఇళ్ల పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలను ప్రతి పేదవానికి ఇవ్వాలనే ఆశయంతో ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. ఇప్పటి వరకు ఇళ్ల పట్టాల కోసం 70, 232 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. గత ప్రభుత్వం పేదలకు ఇచ్చిన సెంటు స్థలాలలో కూడా తీవ్ర అవినీతికి, అక్రమాలకు పాల్పడిందని అన్నారు. జగనన్న కాలనీల పేరుతో అనేక అవకతవకలకు పాల్పడ్డారని చెప్పారు. లబ్దిదారుల ఎంపికలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారుని ఆరోపించారు. ధనవంతులు, ఉద్యోగులు, పార్టీ కార్యకర్తలు, అనుయాయులకు ఇళ్ల పట్టాలు పంచి పెట్టారని ధ్వజమెత్తారు. ఇళ్ల పట్టాల కోసం భూముల కొనుగోలు లోనూ పెద్ద ఎత్తున దోపిడీ చేశారని గుర్తుచేశారు. నివాసయోగ్యం కాని భూములను, శశ్మానాలు, డంపింగ్ యార్డులు పక్కనున్న భూములను, వర్షం వస్తే మునిగిపోయే భూములను రెండింతలు, మూడింతలు అధిక ధరలకు ప్రభుత్వంతో కొనిపించి ప్రజాధనాన్ని లూటీ చేశారని అన్నారు. మొత్తం 10,500 కోట్ల రూపాయలతో 26 వేల ఎకరాల ప్రయివేట్ భూములను కొనుగోలు చేశారు ఇందులో నుండి వేల కోట్ల రూపాయలు వైసీపీ నేతలు, కార్యకర్తల జేబుల్లోకి వెళ్లాయని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా.. పేదలకు మేలు చేయాలనే అందరికీ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారని చెప్పారు. ప్రతి పేదవానికి నివేశన స్థలాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు.

# బస్టాండ్ కాదు సమస్యల గూడు!

**- మౌలిక వసతుల కోసం యువజన సమాఖ్య పోరుబాట!**

**- బస్సుల కంటే బంకులే ఎక్కువ ప్రజలకు ఇబ్బందులు తారాసపాటు!**

**- బస్టాండ్ లో స్థలం లేక రోడ్డు మీదే బస్సులు ప్రయాణికుల అవస్థలకు ఎవరు బాధ్యులు?**

**- తక్షణమే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఉద్యమం ఏఐవైఎఫ్ హెచ్చరిక!**



దేవనకొండ -/మార్చి 03 - జనం రిపోర్టర్ : దేవనకొండ బస్టాండ్‌లో మౌలిక వసతుల సమస్యలు తీవ్రంగా మారాయి. మండల కేంద్రమైన ఈ బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు మలమూత్ర విసర్జన కోసం ఇబ్బందిపడుతున్నారు. ఈ సమస్యలపై అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ, వెంటనే మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు బి. రవికుమార్, కార్యదర్శి ఎం. రామాంజనేయులు మాట్లాడుతూ, మండల కేంద్రంలోని ప్రధాన బస్టాండ్‌లో మంచినీటి సదుపాయం, మరుగుదొడ్లు, కూర్చునే స్థలం వంటి ప్రాథమిక సదుపాయాలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 44 గ్రామాలకు కేంద్రంగా



ఉన్న ఈ బస్టాండ్‌పై పలు మార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. బస్టాండ్ పరిసరాల్లో తగిన శుభ్రత లేకపోవడం, నీటి లేమితో దుర్వాసన వ్యాపించడంతో ప్రయాణికులు నిలబడేందుకు ఇష్టపడడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వేసవికాలంలో సమస్య మరింత తీవ్రమవుతుందని, తక్షణమే ఆర్టీసీ అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న నిర్లక్ష్య విధానాన్ని నిరసిస్తూ, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. బస్టాండ్‌లో తగిన స్థలం లేకపోవడం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా అక్కడికి ఒక్క బస్సు కూడా రాకుండా రోడ్డు పైనే నిలబడిపోతున్నాయని , దీంతో వెనుక వస్తున్న వాహనాలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని. ఈ విషయంపై పలుమార్లు ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, వారు పట్టించుకోవడం లేదు. బస్టాండ్ స్థలంలో అనుమతించిన బంకులకు ఇచ్చిన అనుమతులకన్న మరింత ముందుకు వచ్చి నిర్మించిన నిర్మాణాల వల్ల, బస్సులు నిర్దేశిత ప్రదేశంలో నిలబడలేక రోడ్డు మీదే నిలబడుతున్నాయి. అనేక మార్లు వాటిని తొలగిస్తామని చెప్పినప్పటికీ, ఇప్పటికీ చర్యలు తీసుకోలేదు. బస్సులు రోడ్డు మీదే నిలబడి ఉండటంతో ఇతర వాహనాలకు ఆటంకం ఏర్పడుతోంది. ప్రయాణికులకు కూడా తీవ్ర అసౌకర్యంగా మారింది. దీనివల్ల అనేక ఇబ్బందులు, అవస్థలు పడుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్‌లోని సమస్యలను తక్షణమే పరిష్కరించి, బస్సులు సరిగ్గా నిలబడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బస్టాండ్ పునర్నిర్మాణం చేసి మౌలిక వసతులు కల్పించేవరకు పోరాటం కొనసాగిస్తామని ఏఐవైఎఫ్ నాయకులు హెచ్చరించారు. ప్రజా ప్రయోజనాలను పరిరక్షించేందుకు ఆర్టీసీ యాజమాన్యం తక్షణమే స్పందించాలి, లేకుంటే మరింత పెద్ద ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ప్రజా ప్రయాణం సులభంగా మారేలా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో మహబూబ్ బాషా, నరేష్, భాస్కర్, వీరాంజనేయులు, రామంజి, కృష్ణ, చాంద్ బాషా, రవికుమార్, మధుబాబు, మిన్నల్లా తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలనప అవగాహన కార్యక్రమం




రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారి వారి అదేశాలు మేరకు సోమవారం మహిళా దినోత్సవ వారోత్సవాలు లో భాగంగా బాల్య వివహాల నిర్మూలన వాటి పై అవగాహన గురించి ప్రచారంలో భాగంగా ప్రముకలతో ఈ రోజు సంతకాల సేకరణ మరియు కొవ్వోతులతో ర్యాలి మరియు మొక్కలు నాటుట, బాల్య వివహాల పై ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించుట జరిగినది. ఈ సందర్భంగా సిడిపిఓ సుచిత్ర మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం క్షణించి అతి తక్కువ కాలంలోనే ముసలివారీగా తయారవుతారు అన్నారు కనీసం వివాహం చేసే సమయానికి బాలికకు 18 సంవత్సరాలు నిండి ఉండటం ఎంతో అవసరమని ఆరోగ్య దయకమని ఆమె తెలిపారు బాల్య వివాహాల్లో భాగంగా బాలురకు 21 సంవత్సరాలు వయసు నిండితేనే వివాహం చేయాలని ఆమె కోరారు లేనిపక్షంలో వారు జీవనం అస్తవ్యస్తంగా తయారవుతుందని ఆమె సూచించార ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్, కార్యాలయ సిబ్బంది మరియు అంగన్వాడి కార్యకర్తలు,

# అలనాటి ఛాయాగ్రహిని గూడూరి సుశీల మృతి....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 03. గోదావరిఖనిలో మహిళ ఛాయాగ్రహినిగా రాణించిన గూడూరి సుశీల దేవి సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు సుశీల దేవి భర్త ప్రముఖ నవోదయ ఫోటో స్టూడియో నిర్వాహకుడు శ్యామ్ సుందర్ వారి కుమారులు పవన్ కుమార్ నవీన్ కుమార్లు కూడా ఫోటోగ్రాఫర్ గా రాణించారు పట్టణంలో అందరికీ సుపరిచితులైన ఈ కుటుంబం సుశీల మరణంతో దుఃఖసాగరంలో మునిగిపోయింది సుమారు మూడు దశాబ్దాలుగా స్టూడియో నిర్వహణతో పాటు మహిళా ఫోటోగ్రాఫర్ గా సుశీల దేవి సేవలు అందించారు.కాగా సుశీల దేవి మరణం పట్ల పలువురు సంతాపం వ్యక్తపరిచారు. ఆమె మృతదేహాన్ని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ కుమార్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులతో పాటు ప్రతినిధులు సందర్శించి నివాళులర్పించారు.

# లింగ సమానత్వని ప్రోత్సహించటంలో పురుషుని ఆవశ్యకత

రేపల్లె ( జనం రిపోర్టర్ ) : గౌరవ బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ కేంద్రంలో ఉన్న ఆక్స్ఫర్డ్ స్కూల్ నందు విద్యార్థినిలకు లింగసమానత్వాన్ని ప్రోత్సహించడంలో పురుషుల యొక్క ఆవశ్యకత గురించిలి ఎస్సేతిరుమలరావు రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బాలికలు అధిక సంఖ్యలో ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లు పారిశ్రామిక యజమానులకు లాభాలు పెంచడం కోసం మాత్రమే పనిచేస్తున్నాయి.....




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 03. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనం 26000/- రూపాయలు నిర్ణయించి, అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 2025 మార్చి 1,7 వరకు రాష్ట్రంలో జరుగుతున్న క్యాంపెయిన్ లో భాగంగా రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో..సోమవారం ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 ముందు నిర్వహించిన గేటు మీటింగ్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కనీస వేతనాలు ఉమ్మడి రాష్ట్రంలో 2006 నుండి 2012 మధ్య సవరణలు చేశారని,చివరిసారి టిఆర్ఎస్ ప్రభుత్వం 2021 లో కొన్ని జీవోలను సవరించిందని, కానీ అది అమలుకు నోచుకోలేదన్నారు. 5 సంవత్సరాలకు ఒకసారి సవరించాల్సిన జీవోలు 12 సంవత్సరాల కాలం గడిచిన సవరించలేదని, గత టీఆర్ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా పారిశ్రామిక యజమానులకు లాభాలు పెంచడం కోసం మాత్రమే పనిచేస్తున్నాయని, కార్మికుల వేతనాలు మాత్రం పెంచలేదని, యజమానులకు వేల కోట్ల లాభాలు అర్జించే విధంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాలు పెంచాల్సిన తరుణంలో, జీవోల సవరణ పేరుతో తగ్గించి తన వర్గ నైజాన్ని చాటుకుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన చెప్పు చేతుల్లో ఉండే ఐఎన్టియుసి నాయకులు జనక్ ప్రసాద్ చైర్మన్ గా కనీస వేతనాల సలహా మండలి బోర్డు ఏర్పాటు చేశారని, కనీస వేతనాల సలహామండల్లో పోరాడే సిఐటియు కు ప్రాతినిధ్యం కల్పించకుండా, కేవలం కాంగ్రెస్ వారికి మాత్రమే అవకాశం కల్పించారని, మిగతా కార్మిక సంఘాలకు ఎవరికి ప్రాతినిధ్యం కల్పించలేదని, రాబోయే ఎప్రిల్ లోగా, కనీస వేతనం 26,000/-అమలు అయ్యే విధంగా జనప్రసాద్ చైర్మన్ గా ఉన్న కనీస వేతన సలహా మండలి నిర్ణయం తీసుకొని ప్రకటించాలని, లేనియెడల కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా కనీస వేతనాల సలహామండలిలో మిగతా సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, డిమాండ్ చేస్తూ 2025 మార్చి 6న. జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా చేసి వినతి పత్రాలు ఇవ్వాలని, అలాగే మార్చి 7న. హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున జరిగే ధర్నాకు రాష్ట్రంలోని కాంట్రాక్ట్ కార్మికులు అందరూ హాజరై ధర్నాను విజయవంతం చేసి, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి,మన కనీస వేతనాలను సాధించుకునేందుకు కార్మికులందరూ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.గేట్ మీటింగ్లో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వి కుమారస్వామి, ఏ ముత్యంరావు, ఎన్ బిక్షపతి,ఎం రామాచారి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్, నాయకులు దండ రాఘవరెడ్డి, కాదశి మల్లేష్,కే రాజ్ కుమార్, చంద్రమౌళి, ఏ శంకర్, నారాయణ,కనకయ్య, అజయ్, విజయ్, శంకర్,నారాయణ రెడ్డి , శ్రీనివాస్, రాజయ్య, రవి, నరేష్ మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా ప్రారంభమైన సైన్స్ అకాడమీస్ లెక్చర్ వర్క్‌షాప్.




పొన్నూరు ( జనం రిపోర్టర్ ) :క్రిస్పర్-క్యాస్9 సాంకేతికత ద్వారా జీనోమ్‌లో నిర్దిష్ట మార్పులు చేయడం, జన్యుపరమైన రుగ్మతలను సరిదిద్దడం, వ్యవసాయంలో అధిక దిగుబడులు పొందడం, కొత్త థెరపీలను అభివృద్ధి చేయడంలో విస్తృతంగా ఉపయోగపడుతోందని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ మాజీ వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ అప్పారావ్ పొదిలె అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ, తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్లాంట్ సైన్సెస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో “ సైన్స్ అకాడమీస్ లెక్చర్ వర్క్‌షాప్ ఆన్ రీసెంట్ ట్రెండ్స్ ఇన్ మోలిక్యులర్ బయోలజీ అండ్ బయోటెక్నాలజీ” అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న వర్క్‌షాప్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ మాజీ వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ అప్పారావ్ పొదిలె మాట్లాడుతూ ప్లాంట్ మైక్రోబియోమ్ అనేది ఒక మొక్క చుట్టూ మరియు దాని లోపల నివసించే సూక్ష్మజీవుల (బాక్టీరియా, శిలీంధ్రాలు, వైరస్‌లు, మరియు



ఇతర మైక్రో ఆర్గానిజం) సమూహమని, ఈ సూక్ష్మజీవులు మొక్కల పెరుగుదల, వ్యాధి నిరోధకత, మరియు భూసార వృద్ధికి ఎంతో సహాయపడతాయని వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితిలో ప్లాంట్ మైక్రోబియోమ్‌పై పరిశోధనలు విస్తృతంగా జరుగుతున్నాయని, వీటి పారిశ్రామిక, వ్యవసాయ, మరియు ఔషధ రంగాల్లో అనేక అనువర్తనాలు ఉన్నాయని పేర్కొన్నారు.కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన అస్పైం-బయోనెస్ట్ డైరెక్టర్ అండ్ కోఆర్డినేటర్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్లాంట్ సైన్సెస్ హెడ్ ప్రొఫెసర్ రాజగోపాల్ సుబ్రమణ్యం మాట్లాడుతూ వ్యవసాయం, బయోటెక్నాలజీ, ఆరోగ్య సంరక్షణ, ఔషధ పరిశ్రమ మరియు సంబంధిత రంగాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో ఆవిష్కర్తలను ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులకు స్టార్టప్‌లు, ఆవిష్కర్తలకు మార్గదర్శకత్వం, పేటెంట్ మార్గదర్శకాలు, నిధుల సాయం, శిక్షణలు మరియు వర్క్‌షాప్‌లు నిర్వహించాలన్నారు. సింగిల్%-%సెల్ సిక్వెన్సింగ్ సాంకేతికత ద్వారా, వ్యక్తిగత కణాల జీనోమిక్ మరియు ట్రాన్స్‌క్రిప్టోమిక్ సమాచారం పొందవచ్చునన్నారు. ఇది కణ స్థాయి వివిధతలను అర్థం చేసుకోవడానికి, కేన్సర్ వంటి రుగ్మతలలో కణాల పరివర్తనలను గుర్తించడానికి సహకరిస్తుందన్నారు. సింథటిక్ బయాలజీ ద్వారా, కొత్త జీవకణాలు, జీవసంస్థలు సృష్టించడం, కొత్త ఔషధాలు, బయోఫ్యూయెల్స్, మరియు పర్యావరణ అనుకూల ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రస్తుతకాలంలో, వాతావరణ మార్పులు మరియు పర్యావరణ పరిస్థితులలోని మార్పులు వల్ల అజీవ ఒత్తిడి అనేది పంటల మరియు సముద్ర జీవుల (శైవలాలు, మొక్కలు) ఉత్పత్తిపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తోందన్నారు. పొడి, ఉష్ణోగ్రత మార్పులు, లవణత్వం, మరియు లోహ కాలుష్యం వంటి ఒత్తిళ్ల కారణంగా జీవ వ్యవస్థలు ప్రభావితమవుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా హాజరైన బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ పీ.కొండయ్య మాట్లాడుతూ క్యాన్సర్ అనేది ప్రపంచవ్యాప్తంగా అత్యంత తీవ్రమైన ఆరోగ్య సమస్యలలో ఒకటిగా మారిందన్నారు. క్యాన్సర్ కణాలు అవశ్యక సిగ్నలింగ్ మార్గాలను నిరంతరం యాక్టివ్‌గా ఉంచి అన్‌కంట్రోల్డ్‌గా పెరుగుతాయన్నారు. క్యాన్సర్ కణాలు పెరుగుదల నియంత్రణ చేసే ప్రోటీన్లు (పి53, రెటినోబ్లాస్టోమా ప్రోటీన్) పనితీరును దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. కారోటెనాయిడ్లు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేసి, క్యాన్సర్ మరియు గుండెజబ్బుల నివారణలో సహాయపడతాయని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్, వర్క్‌షాప్ కన్వీనర్ ఆగేపాటి ఎస్.రాఘవేంద్రరావు మాట్లాడుతూ మొక్కలు మన జీవితానికి పునాది మాత్రమే కాకుండా అవి మనకు ఆహారం, ఆక్సిజన్ అందించడమే కాదు, మన శాస్త్రీయ అవగాహనకు, పర్యావరణ సమతుల్యతకు, ఆర్థిక అభివృద్ధికి కీలకంగా ఉంటాయన్నారు. మొక్కల విశేష గుణాలు వాటిని అసాధారణంగా ఆసక్తికరమైనవిగా మారుస్తాయని పేర్కొన్నారు. మొక్కలు కేవలం జీవనాధారం మాత్రమే కాదని, అవి ప్రకృతి అద్భుతాలని తెలియజేసారు. మొక్కల ఆలోచన శక్తి, వైద్య ప్రయోజనాలు, ప్రకృతి పరిరక్షణలో పాత్ర మరియు అందచందాలు వాటిని మరింత ఆసక్తికరమైనవిగా మారుస్తాయన్నారు. మనం మొక్కలను రక్షించడమే కాదు, వాటి గురించి మరింతగా అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## పదవులు పొందిన వారు
## పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలి

రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : రేపల్లె నియోజకవర్గ వివిధ విభాగాల అధ్యక్షులుగా నియమితులైన నాయకులు బిసి సెల్ - పాగోలు వెంకటేశ్వరరావు . పంచాయతీరాజ్ - మత్తి రవికుమార్ . యువజన విభాగం- దొంతిబోయిన కొండలరెడ్డి . రైతు విభాగం- కొండేపి శ్రీనివాసరావు .రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డా"ఈవూరు గణేష్ గారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ రేపల్లె నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి వ్యవస్థాపక అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీ పనితనం చూసి పార్టీలో పదవులు ఇవ్వడం జరిగిందని దానికి బదులుగా నిబద్ధతతో పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలి అన్నారు. వైఎస్ఆర్సిపి లో పదవులు పొందారు అంటే మీపై బాధ్యతలు పెరిగాయని పదవులు పొందిన వారు ప్రజల్లోకి వెళ్లి పార్టీ యొక్క సిద్ధాంతాలు వారికి తెలియజేసి పార్టీకి అండగా నిలిచేలా చర్యలు చేపట్టాలన్నారు ఎన్ని ఇబ్బందులు ఇచ్చిన రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయానికి కంకణబుద్ధులై పని చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో భాగంగా నగరం మండల కన్వీనర్ ఇంకొల్లు రామకృష్ణ , చెరుకుపల్లి మండల కన్వీనర్ దుండి వెంకటరామిరెడ్డి బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన ప్రధాన కార్యదర్శులు లుక్కా బాపనయ్య ఉయ్యూరు శాంతి రాజు, జిల్లా కార్యదర్శి నిజాంపట్నం కోటేశ్వరావు , వెనిగళ్ళ వారి పాలెం సర్పంచ్ శ్యామ్ ప్రసాద్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి
## జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి అంజయ్య



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఈనెల 5 నుండి ప్రారంభమయ్యే ఇంటర్ మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య అన్నారు. సోమవారం ఆయన ఆత్మకూర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ 2025 మార్చ్ 5వ తేదీ నుండి జరగనున్న ఇంటర్ పరీక్షల నిర్వహణ పరీక్ష హాళ్లను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ భాగ్య వర్ధన్ రెడ్డితో మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరికీ పరీక్షకు సంబంధించిన తగు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఈ సి సభ్యులు నరేంద్ర కుమార్,రాజశేఖర్ , కళాశాల డి ఐ ఈ ఓ ఆఫీస్ సూపర్డెంట్ నరేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## జూద క్రీడలంటూ నిరాధార ఆరోపణలు తగదు




రేపల్లె (జనం రిపోర్టర్) :జన సైనికులు జూద క్రీడలు నిర్వహిస్తున్నారంటూ నిరాధార ఆరోపణలు చెయ్యటం తగదని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ హెచ్చరించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసైనికులు విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నియోజకవర్గం జూద క్రీడలకు అడ్డగా మారిందన్నారు. ఆనాడు నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై జూద క్రీడలపై గళమెత్తింది జన సైనికులే అని గుర్తుచేశారు. సమగ్రమైన విచారణ చేసి, ఆధారాలతో వార్త కథనాలు ప్రచురించాలి తప్పా.. కక్షపూరితంగా వ్యవహరిస్తూ కూటమి పార్టీల మధ్య విభేదాలు సృష్టించేలా వ్యవహరించడం తగదన్నారు. ఎన్నికలకు ముందు పట్టణంలో ఉన్న అనేక ప్రజా సమస్యలపై పోరాటం చేసిన ఘనత జనసేన పార్టీకి ఉందన్నారు. మండలంలోని ఉప్పూడి గ్రామపంచాయతీలో వైసిపి నాయకులు పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నారంటూ ఆధారాలతో బయటపెట్టిన అప్పటి సొంత పార్టీ నేత ప్రస్తుత జనసేన పార్టీ ఎంపీటీసీ సోదరుడిపై అక్రమంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అసత్య కథనాలు, సోషల్ మీడియాలో చెప్పలేని పదజాలాన్ని ఉపయోగించి రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కనీసం ప్రతిపక్ష హెూదా కూడా దక్కకుండా రాష్ట్ర ప్రజలు తీర్పు ఇచ్చిన ఇంకా బుద్ధి రాలేదని మండిపడ్డారు. జనసేన పార్టీకి చెందిన నియోజకవర్గ నేతలకు జూదక్రీడలు అంటగట్టటం వెనుక కుట్ర దాగి ఉన్నదని చెప్పారు. రాజకీయాల నుండి గౌరవంగా తప్పుకుంటాం కానీ జూద క్రీడలతో జేబులు నింపుకోవాల్సిన అవసరం జన సైనికులకు లేదని చెప్పారు. జన సైనికులకు సంబంధం లేని జూద క్రీడలను అంటగట్టాలని చూస్తే న్యాయబద్ధంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మలిశెట్టి సాయి, సురేష్ కొలసాని అనిల్, కుక్కిలిగడ్డ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాదీ జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖలో ఫిబ్రవరి 2025 సంవత్సరం ఒక్క నెలకిగాను ట్యాక్స్ చెల్లించని 153 వాహనాలను సీజ్ చేసే 46,62,375 రూపాయల జరిమానాను ఓక్క నెలలోనే వసూలు చేయడం జిరిగిందని జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా పరిధిలోని వాహనదారులు ఆన్లైన్లో లేదా మీ సేవ ద్వారా ఇంకా ట్యాక్స్ చెల్లించని వాహనదారులు ఆన్ లైన్ లో లేదా మీసేవా ద్వారా ట్యాక్స్ చెల్లించాలని ఆయన తెలిపారు. ట్యాక్స్ చెల్లించనీ వాహనాల్లో ఎక్కువగా మధ్య, చిన్న వాహనాలు వాహనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అలాగే ప్రతి ఒక్క వాహనదారుడు తమ వాహనాన్ని వారి మొబైల్ నెంబర్ కి లింక్ చేసుకోవాలని, తద్వారా వాహనానికి సంభందించిన సమాచారం, ఫిటెనెస్, రెన్యువల్, టాక్సీ పేమెంట్స్ మొదలగు సమాచారం మొబైల్ ఫోన్ ద్వారా పోందవచ్చని అయన ఆ ప్రకటనలో తెలిపారు.

## చంద్రబాబు మాట్లాడిన
## వ్యాఖ్యలనువెనక్కి తీసుకోవాలి జిల్లా ఎస్సీ సెల్ మూర్తి



మడకశిర(జనం రిపోర్టర్) : మడకశిర పట్టణంలోని సోషల్ మీడియా ద్వారా శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ నరసింహమూర్తి మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొత్తం ప్రజానీకానికి ముఖ్యమంత్రి వా లేక పోతే తెలుగుదేశం పార్టీకి చెందినటువంటి వారికి మాత్రమే మీరు ముఖ్యమంత్రివ అని వైయస్సార్ పార్టీ తరఫున సూటిగా అడుగుతున్నా చంద్రబాబునాయుడు రాజ్యాంగ బద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడి నటువంటి మీరు వైయస్సార్ పార్టీ వారికి ఏ పనులు చేయకూడదని వారికి పనులు చేస్తే పాముకు పాలు పోసినట్లు అవుతుందని బహిర్గతంగా మాట్లాడడం చూస్తే విడ్డూరంగా ఉన్నది ముఖ్యమంత్రి అని మీరు గుర్తు పెట్టుకోవాలి వైయస్సార్ పార్టీ వాళ్లు కూడా పన్నులు టాక్స్ లు ప్రభుత్వానికి చెల్లిస్తున్నారనేది గుర్తు ఏరగాలిముఖ్యమంత్రి పదవి బాధ్యతలు చేపట్టేటప్పుడు పక్షపాతం గాని రాగద్వేషాలు లేకుండా ప్రజలకుసేవ చేస్తానని ప్రమాణ స్వీకారం చేసి మీరుఇలా మాట్లాడడం సిగ్గుచేటు యావత్ ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి మీరు బేషరుత్తుగా క్షమాపణలు చెప్పి ముఖ్య మంత్రిగా కొనసాగితే ప్రజలు క్షమిస్తారు గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నిండు సభలోనే పార్టీలకు అతీతం తంగా సంక్షేమ పథకాలు అందిస్తాన్నానని మీకంటే వయసులో చిన్నవారైనా మా ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్ర ప్రజానీకానికి మంచి సందేశం ఇచ్చినవారుగా చిర స్థాయిగా నిలిచిపోయారని ఆయన మాట్లాడిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి
## దళితులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

**రాష్ట్ర స్థాయి సమావేశాలు జయప్రదం చేయాలని పిలుపు.**

**:-డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్.**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో.(జనం రిపోర్టర్) : ఈనెల 10 11 12 న వేములవాడ లో జరుగు దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సమావేశాలు విజయవంతం చేయాలని డిహెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో దళిత హక్కుల పోరాట సమితి వాల్ పోస్టర్ ను జిల్లా ముఖ్య నాయకులతో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా భూమేశ్వర్ మాట్లాడుతూ..స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచినప్పటికీ దళితులు నేటికీ ఆర్థిక స్వాతంత్రం సాధించలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి సంక్షేమ పథకాల అమలు చేయాలని అన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ ను పటిష్టం చేయాలని దళిత బంధు కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మొనుగూరి హనుమంత్,జిల్లా సహాయ కార్యదర్శి రామిల్ల రాంబాబు,ఎండి ముక్కురం,శనిగరపు ప్రవీణ్, సిరికొండ చిన్న నరసయ్య, నాగరాజు,మాదాసు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.




## బాల్యవివాహాల నిర్మూలనప అవగాహన కార్యక్రమం




రేపల్లె. (జనం రిపోర్టర్) :జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారి వారి అదేశాలు మేరకు సోమవారం మహిళా దినోత్సవ వారోత్సవాలు లో భాగంగా బాల్య వివహాల నిర్మూలన వాటి పై అవగాహన గురించి ప్రచారంలో భాగంగా ప్రముకలతో ఈ రోజు సంతకాల సేకరణ మరియు కొవ్వోతులతో ర్యాలి మరియు మొక్కలు నాటుట, బాల్య వివహాల పై ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించుట జరిగినది. ఈ సందర్భంగా సిడిపిఓ సుచిత్ర మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం క్షణించి అతి తక్కువ కాలంలోనే ముసలివారీగా తయారవుతారు అన్నారు కనీసం వివాహం చేసే సమయానికి బాలికకు 18 సంవత్సరాలు నిండి ఉండటం ఎంతో అవసరమని ఆరోగ్య దయకమని ఆమె తెలిపారు బాల్య వివాహాల్లో భాగంగా బాలురకు 21 సంవత్సరాలు వయసు నిండితేనే వివాహం చేయాలని ఆమె కోరారు లేనిపక్షంలో వారు జీవనం అస్తవ్యస్తంగా తయారవుతుందని ఆమె సూచించార ఈ కార్యక్రమంలో సూపర్వైర్స్, కార్యాలయ సిబ్బంది మరియు అంగన్వాడి కార్యకర్తలు,

## ఏసీపీ కిషన్ గౌడ్ ను మర్యాదపూరకంగా కలిసిన
## గోటూరి రవీందర్ గౌడ్ కమిటీ ఆధ్వర్యంలో ఏసీపీ కి సన్మానం



రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి (జనం రిపోర్టర్) :బీసీ పొలిటికల్ జేఏసీ రంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. బీసీ పొలిటికల్ జేఏసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయినా గోటూరి రవీందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికయినా రేనట్ల మల్లేష్ గౌడ్, చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షునిగా ముత్యాల వినోద్ సాగర్ ఎన్నికయ్యారు. ఈ సందర్బంగాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చేవెళ్ల ఆసిసిస్టెంట్ కమీషనర్



అఫ్ పోలీస్ ( ఏసీపీ ) కిషన్ గౌడ్ ను ఏసీపీ కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిశారు. అనంతరం ఏసీపీ కిషన్ గౌడ్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గోటూరి చరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లింగ సమానత్వని ప్రోత్సహించటంలో పురుషుని ఆవశ్యకత



రేపల్లె (జనం రిపోర్టర్) :గౌరవ బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ కేంద్రంలో ఉన్న ఆక్స్ఫర్డ్ స్కూల్ నందు విద్యార్థినిలకు లింగసమానత్వాన్ని ప్రోత్సహించడంలో పురుషుల యొక్క ఆవశ్యకత గురించిలి ఎస్సేతిరుమలరావు రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బాలికలు అధిక సంఖ్యలో ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## దుర్వాసనతో మొగల్తూరు పంట కాలువ...
## లిఫ్టింగ్ ద్వారా మంచినీటి ప్రాజెక్టుకు పంట కాలవ నీరు..
## అనారోగ్యాల బారిన పడుతున్న ప్రజలు...
## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు..





మొగల్తూరు(జనం రిపోర్టర్) :శివారు ప్రాంతం అయిన మొగల్తూరు ప్రధాన పంట కాలువ దుర్వాసనతో కంపుకొడుతోంది. పంట కాలువ లో తూడు పేరుకుపోవడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. నిడదవోలు నుండి ప్రవహించే పంట కాలువ మొగల్తూరు శివారు లాకు వరకూ ప్రవ హించి, అక్కడినుండి పంట కాలువ ఉప్పుటేరులో కలుస్తోంది. ఇదే ప్రధాన కాలువ నీటిని తీరంలోని మొగల్తూరు బృహత్తర మంచినీటి ప్రాజెక్టుకు లిఫ్ట్ చేస్తున్నారు. కాలువలో నీరు చెత్తా చెదారాలు, తూడు పువ్వుల మొక్కలు, గుర్రపు డెక్క లతో పేరుకుపోవడంతో ప్రధాన కాలువలో శివారున ఉన్న నీరు కాస్త కలుషితంగా మారి దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఇదే కాలువ నీటిని కెపి పాలెం, మొగల్తూరుల్లోని సిబిడబ్ల్యు మంచినీటి ప్రాజెక్టు చెరువులకు వాడుతున్నందన ఈనీటిని తాగుతున్న ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం నెలకొంది. మొగల్తూరు, మండలం శివారు ప్రాంతం కావడంతో ఇక్కడ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కాలువ ఎగువ నుండి సమగ్ర నీరు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా పంట కాలువను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచే విధంగా ఇరిగేషన్ అధికారులు పనిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నవాబుపేట్ కేజీబీవీ లో ఎలుక కాటుకు విద్యార్థులకు
## గూటు 8 మందివిద్యార్థినిలకు కరిచిన ఎలకలు..!!

**ప్రిన్సిపాల్ శ్రీలత నిర్లక్ష్యంతో విద్యార్థులు బలవుతున్న కేజీబీవీ పాఠశాల..!!**

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన..!!పడుకున్న ప్రదేశంలోనే కరిచిన ఎలకలు**

**మొదటిసారి ఎలుకలు కరిచిన అప్రమత్తం కానీ కేజీబీవీ సిబ్బంది..!!**

**విద్యార్థినిలను సమస్యలు అడిగి తెలుసుకున్న మండల అధికారులు..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ (జనం రిపోర్టర్) : నవాబుపేట మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో 24వ తేదీ నుండి విద్యార్థులు ఎలుకలతో బాధపడుతున్న పట్టించుకుని పంతులమ్మలు ఎక్కడ ఏఎన్ఎం మీడియం కు సమాచారం ఇచ్చిన ఎలుకలు కరిస్తే ఏమి కాదులే అంటూ పట్టింపు లేనట్టు బదిలీ వేసిన నర్సు ప్రిన్సిపాల్ మేడంకు సమాచారం ఇచ్చిన చూద్దాంలే అంటూ నామమాత్రంగా ఎలుకలు ఖర్చులు మామూలే లే అంటూ పట్టించుకోని ఉపాధ్యాయులు క్లాస్ టీచర్ అయితే ప్రిన్సిపాల్ కి సంబంధం లేదు మేమేం చేయాలంటూ చేతులు దులుపుకుంటున్న వైనం విద్యార్థులు అయోమయంగా పాఠశాలలో బ్రతుకుతున్నారు. 24వ తేదీ నుండి ఇప్పటివరకు 8 మంది విద్యార్థులను ఎలుకలు కాటు వేసిన ఉపాధ్యాయులు మాత్రం పటింపు లేనట్టు వదిలేస్తుంద్రు మా గ్రామాలకు పేరెంట్స్ కు సమాచారం ఇద్దామంటే ఏమి చేయాలో అర్థం కాక బాధలు భరించలేక పాఠశాలలో బ్రతుకుతున్నామంటూ విద్యార్థులు బోరున ఎలా పోసుకుంటున్నారు. సోమవారం ఉదయం నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు వెళుతుండగా దారిలో విద్యార్థి తండ్రి గోపాలు రావడం అయినది ఏమైందని విచారించగా జరిగిన సంఘటన విద్యార్థి తండ్రికి వెలబోసింది వెంటనే గోపాల్ కేజీబీవీ పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వెంటనే నవాబుపేట మండలం అధికారులు కేజీబీవీ పాఠశాలకు వెళ్లి జరిగిన సంఘటన తెలుసుకున్నారు.రాత్రి పడుకున్న సమయంలో ఎనిమిది మంది విద్యార్థినిలకు ఎలుకలు కరిచిన సంఘటన వికారాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల కేంద్రంలోని కేజీబీవీ లో 8 మంది విద్యార్థినీలకు రాత్రి పడుకున్న సమయంలో ఎలుకలు కరవడం జరిగిందని విద్యార్థినిలు విద్యార్థినీయుల యొక్క తల్లిదండ్రులు తెలిపారు. ఫిబ్రవరి నెల 22వ తేదీన సంఘటన జరిగిన కాన కేజీబీవీ యొక్క సిబ్బంది అప్రమత్తం లేకపోవడం వల్ల గత నెల 27వ తేదీన మరి కొంతమంది విద్యార్థినీలకు ఎలుకలు కరవడం జరిగిందని విద్యార్థినిలు తెలిపారు. మొదటిసారి ఎలుకలు కరిచినప్పుడు అప్రమత్తం ఉండవలసిన కేజీబీవీ సిబ్బంది తేలికగా తీసుకోవడం వల్ల మరి కొంతమందిని ఆ ఎలుకలకు బలి కావడం జరిగిందని విద్యార్థినీల యొక్క తల్లిదండ్రులు ఆరోపించారు. విద్యార్థినిలను ఎలుకలు కరిచిన విషయాన్ని తెలుసుకున్న నవాబు పేట్ ఎంపీడీఓ అనురాధ, తాసిల్దార్ జయరాం, మండల విద్యాధికారి రహమాన్, ఎంపీ ఓ విజయ్ కుమార్ ఏపీవో లక్ష్మీదేవి,సోమవారం కేజీబీవీ లోని విద్యార్థినిలను విషయం అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీ సిబ్బందికి తహసిల్దార్ జయరాం సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. కేజీబీవీ చుట్టుపక్కల చెత్త చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. విద్యార్థినీల యొక్క తరగతి గదులు, వారు నిద్రిస్తున్న గదులను కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. వంటగది కూడా పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించిన నవాబుపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రోహిత్ ఎలుక కరిచిన విద్యార్థినీలను పరిశీలించారు. ఎలుక కరవటం ద్వారా ఎలుక కరిచిన రోజు మొదలుకొని మొత్తం నాలుగు ఇంజక్షన్లు ఇవ్వవలసి ఉంటుందన్నారు. కరిచిన రోజు ఒక ఇంజక్షన్, మూడవరోజు రెండవ ఇంజక్షన్, ఏడవ రోజు మూడవ ఇంజక్షన్, 28వ రోజు నాలుగవ ఇంజక్షన్ ఇవ్వవలసి ఉంటుందన్నారు. ఆర్గతల గ్రామానికి చెందిన విద్యార్థిని భార్గవికి ఎలుక కాలుకు అధిక లోతులో కరవడంతో నొప్పితో తో బాధపడటం జరిగింది. ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకూడదని మండల అధికారులు ప్రిన్సిపల్ శ్రీలతకు హెచ్చరించారు.



# భారీ అన్న సమారాధన



మొగల్తూరు (జనం రిపోర్టర్) :మహాశివరాత్రి ముగింపు సందర్భంగా మొగల్తూరు హైస్కూల్ వీధిలో వేంచేసియున్న శ్రీ పార్వతి విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం భారీ అన్న సమారాధన జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ అన్న సమారాధనలో వేలాది మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు కొత్తగడి రెసిడెన్షియల్ హాస్టల్ ను సందర్శించిన వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) : మున్సిపల్ పరిధిలోని కొత్తగా గురుకుల పాఠశాలలోఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థికి అండగా ఉంటాం : వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తగడి సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ లో టీచర్ వేదింపులు భరించలేక పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య ప్రయత్నం చేసుకుందని



తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి రావడం జరిగింది. అందుకు వెంటనే స్పందించిన ఆయన విద్యార్థిని పరిస్థితి ఎలా ఉంది, ఆత్మహత్యా ప్రయత్నం చేసుకోవడానికి గల కారణాలు



ఏంటి అని వెంటనే తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే హాస్టల్ దగ్గర విద్యార్థిని తల్లిదండ్రులు ధర్నా చేస్తున్నారని తెలియడంతో స్పీకర్ ఆదేశాల మేరకు సంఘటన స్థలానికి వెళ్ళిన వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ విద్యార్థినితో మాట్లాడి ఏం జరిగిందో అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ తో మాట్లాడి జరిగిన సంఘటనపై ఆరా తీయడం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్వయంగా విద్యార్థినితో ఫోన్లో మాట్లాడి మీకు నేను అండగా ఉంటానని, ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకొని బాధ్యులను శిక్షిస్తుందని భరోసా ఇచ్చారు.

## జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన జనసేన నాయకులు



వేలేరుపాడు (జనం రిపోర్టర్) :వేలేరుపాడు మండల పరిధిలోని తూర్పుమెట్ట గ్రామానికి చెందిన జనసేన నాయకుడు చిచ్చడి,ప్రసాద్ గత కొద్ది రోజుల క్రితం హార్ట్ ఎటాక్ తో మరణించడం జరిగింది. గ్రామ స్థాయిలో పార్టీకి మంచి నాయకుడు కావడం, పార్టీలో చురుకైన వ్యక్తిని పార్టీ కోల్పోయింది,పార్టీ కి ప్రసాద్ మరణం తీరని లోటని వేలేరుపాడు జనసేనమండల అధ్యక్షులు గణేషుల ఆదినారాయణ అన్నారు, ఆదినారాయణ ఆధ్వర్యంలో 10000(పదివేల రూపాయలు) ఆర్థిక సహాయం సోమవారం నాడు కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా గణేషుల ఆదినారాయణ మాట్లాడుతూ ప్రసాద్ హార్ట్ ఎటాక్ తో చిన్న వయస్సులోనే మృతి చెందడం చాలా బాధాకరం అని అన్నారు. ప్రసాద్ పార్టీకి ఎనలేని కృషి చేశారని కొనియాడారు . ప్రసాద్ మరణం జీర్ణించుకోలేక పోతున్నాం అని నిత్యం గ్రామ సమస్యలు, అభివృద్దే ధ్యేయంగా జనసేన పార్టీలో పని చేసిన వ్యక్తి అని,అలాంటి వ్యక్తి నీ కోల్పోవడం బాధాకరం అని అన్నారు. జనసేన పార్టీ అతని కుటుంబానికి అండగా నిలుస్తుందని తెలిపారు. అలాగే పోలవరం ఎమ్మెల్యే చిర్రి, బాలరాజు త్వరలోనే ప్రసాద్ కుటుంబాన్ని ఓదార్చడానికి వస్తారని, ప్రస్తుతం అసెంబ్లీ జరుగుతుండడంతో రాలేకపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మేచినేని సంజయ్, కొవ్వల క్రాంతి కుమార్, బద్దుల శివరామ్, దేవిరెడ్డీ సుధాకర్, కెచ్చెల శ్రీనివాస్ రెడ్డి,నాగుల, వెంకన్న, కమ్మచిచ్చు కిరణ్,భానుప్రకాష్, వంశీ, సాయి, చంటి,పొట్ల మోహన్, కొర్రి కౌశిక్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2025-26 విద్య సంవత్సరానికి వాటర్ స్పోర్ట్స్ అకాడమీ (క్రీడా పాఠశాల లో) బోయినపల్లి నందు కాయకింగ్, కేనోయింగ్, ఫెన్సింగ్ మొదలైన వాటర్ స్పోర్ట్స్ నందు గిరిజన బాల బాలికలకు శిక్షణ

### వికారాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి తెలిపారు ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్) :ఈ పాఠశాల లో 5వ తరగతి లో (బాలురు-10,బాలికలు-10), మరియు మిగిలినపాయిన 6వ తరగతి(బాలురు-3,బాలికలు-1), 7వ తరగతి(బాలురు-5,బాలికలు-2), మరియు 8వ తరగతి(బాలురు-1,బాలికలు-3) అడ్మిషన్ల ప్రవేశానికి గాను విద్యార్థిని విద్యార్థుల ఎత్తు, బరువు స్టాండింగ్ బ్రాడ్ జంప్, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ త్రో.30మీ. ఫ్లయింగ్ స్టార్ట్. ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ 800మీ. పరుగు పందెం పోటీలు నిర్వహించి ప్రతిభ ఆధారంగా పై ఖాళిలకు ఇంగ్లీష్ మీడియం నందు ప్రవేశాలు కల్పిస్తారు. ఈ పాఠశాల లో ప్రవేశానికి గాను ఐ టి డి ఏ మైదాన ప్రాంత జిల్లాలకు (%×ణూా్ర్శీఖఅ ాతీము%) సంబందించిన బాలబాలికలు అర్హులు ఈ వాటర్ స్పోర్ట్స్ పాఠశాల లో శిక్షణ పొందు బాల బాలిక లకు ప్రత్యేకమైన ఆహారం, వసతి, స్పోర్ట్స్ దుస్తులు, షూస్ మరియు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఆసక్తి కలిగిన గిరిజన బాలబాలికలు రెండు (2)పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, స్కూల్ బోనఫైడ్, ఆధార్ కార్డు జీరాక్స్ సర్టిఫికెట్స్ తో తేది 09.03.2025 వరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం,వికారాబాద్ నందు మరియు ఈ క్రింద పేర్కొన సమీప కార్యాలయం నందు నీర్ణిత సమయం లో దరఖాస్తు చేసుకొనవలెను.మరిన్ని వివరాలకు 8639388553 కి సంప్రదించగలరు.క్ర.సంఎంపిక స్థలముఇన్ ఛార్జ్ అధికారిఫోన్ నెంబర్1గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, మర్పల్లిటి.కుమార్ 95429720942గిరిజన బాలుర వసతి గృహం, కుల్కచర్లఆర్. రాజేందర్99592936043గిరిజన బాలికల వసతి గృహం, తాండూర్ ఆర్.భాగ్య లక్ష్మి 97014876434 గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, బొంరాస్పేట్ నవనీత 6305674797

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను విజయవంతం చేయండి ఆర్జీవన్ సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్

రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 03. రామగుండం ఆర్జి -1 డివిజన్లో మార్చి 8న.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జీఎం కార్యాలయంలో మహిళా ఉద్యోగులు,సేవాసమితి శిక్షకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్జీవన్ సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మార్చి 6న. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక జి ఎం కాలనీ గ్రౌండ్ గోదావరి కళా ప్రాంగణంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే మార్చి 8న.శనివారం ఉదయం 10 గంటలకు ఆర్ సి ఓ ఏ క్లబ్బులో అత్యుత్తమ సేవలందించిన మహిళలకు సన్మానం సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ కిరణ్ బాబు,సీనియర్ పిఓ హనుమంతరావు, సేవా జాయింట్ సెక్రెటరీ బినా సింగ్, ఏఐటియుసి ప్రతినిధి పద్మ, కో-ఆర్డినేటర్ తిరుపతి,రవికుమార్ లు పాల్గొన్నారు లు పాల్గొన్నారు.

## ఊసరవెల్లి లాగా రంగులు మార్చే వ్యక్తి లక్ష్మీకాంత్ రెడ్డి ఆరోపణలను ప్రజలు నమ్మరు



అమరచింత (నర్వ) వనపర్తి ప్రతినిధి మార్చి 3 జనం రిపోర్టర్(జనం రిపోర్టర్) :ఊసరవెల్లి లాగా రంగులు మార్చే బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ఆరోపణలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ అన్నారు. నర్వ పోలీస్ స్టేషన్ ముందు బిజెపి ధర్నా అని చెప్పి అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి నాయకుడు చేసిన ధర్నా చేసిన వ్యక్తి తమపై ఆరోపణలు చేయడం ఆశాస్పదమన్నారు.సోమవారం ఆయన మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి పైన ఆధారాలు లేని ఆరోపణలు చేసిన బిజెపి నాయకుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మఖ్తల్ ఎమ్మెల్యే ఎన్నికల కంటే ముందు డబ్బులు లేవని, ఎమ్మెల్యే గెలిచిన తర్వాత కోట్లు సంపాదించాడని, కార్లు కొన్నాడని, భూములు కొనుగోలు చేశారని, కొందరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పేరుతో తప్పుడు ప్రచారం చేసేవాళ్లను ఉపేక్షించేది లేదన్నారు. ఆరోపణలు చేసే వారి దగ్గర. ఆధారమైన ఉంటే ఉత్తరాలు రాసేవారు బహిరంగంగా వచ్చి చూయించాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసుశాఖ వారిని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## :ఏజెన్సీలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం

రాజవొమ్మంగి,అడ్డతీగల(జనం రిపోర్టర్) :ఏజెన్సీలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం కలిగించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాజవొమ్మంగి ఎపిఆర్ బాలికల జూనియర్ కాలేజీ,అడ్డతీగల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలో అన్ని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు మంచి వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా వెలుతురు,ఫ్యాన్లు, త్రాగునీరు ఎక్కడికి అక్కడ ఏర్పాటు చేయాలని తెలియజేశారు ఏజెన్సీలో పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్ష సమయానికి ముందుగా సంబంధిత పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరు అవ్వాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా ఎటువంటి ఇబ్బందులకు తావు లేకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా. రాజవోమంగి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ ఈ ఆస్పత్రికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి సంబంధిత వ్యాధులకు ఉచిత మందులు రోగులకు అందజేయాలని ఆయన అన్నారు. ఈ ఆసుపత్రిలో ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది, ఎంతమంది సిబ్బంది ఉన్నది. ప్రతిరోజు ఎంతమంది రోగులు ఈ ఆస్పత్రికి వచ్చుచున్నది అదేవిధంగా ఈ ఆసుపత్రి పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది ఆయన ఆరా తీశారు.

## అధికారులూ..... మాకు దారి చూపరూ....





వేటపాలెం (జనం రిపోర్టర్) :దేశాయిపేట పంచాయితీ పెట్రోల్ బంక్ వెనుక ఎస్సీ కాలనీలోని రోడ్లు ఆక్రమణకు గురై స్థానికులను బాగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వివరాలు లోకి వెళితే ఎస్సీ కాలనీవాసులు రోడ్డు ఆక్రమణ గురించి పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారి సమస్య పరిష్కరించబడలేదు. రోడ్డు సగం ఆక్రమణకు గురి కాగా మిగిలిన సగం చిల్ల చెట్లతో నిండిపోయి దారి పూర్తిగా మూసుకుపోయిన వైనం కనిపిస్తుంది. రాత్రి సమయములో ఆ రోడ్లపై వాహనాల ప్రయాణం నల్లేరు మీద నడకలా మారింది. ప్రమాదాలు జరుగుతున్న ఆ రోడ్లపై మరణాలు సంభవిస్తే తప్ప అధికారులు స్పందించరేమో అని స్థానికులు వాపోతున్నారు. గల్లీ ఆక్రమణదారులతో పంచాయితీ అధికారులు లాలూచీపడి ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ గల్లీని పట్టించుకోవడం లేదు అని స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గల్లీ ఆక్రమణలను తొలగించి ప్రమాదాల నుండి కాపాడవలసిందిగా కోరుతున్నారు.

## నవాబుపేట్ మండల్ నిరుపయోగంగా ఉన్న దివ్యాంగుల బిల్డింగ్ ప్రారంభ చేయాలని దివ్యాంగుల సంఘం జిల్లాఅధ్యక్షుడు పోతురాజు సుధీర్ ఎంపీడీఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ (జనం రిపోర్టర్) :నవాబ్ పేట మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న వికలాంగుల భవనాన్ని పునరుద్ధరించి వికలాంగులకు ఉపయోగకరంగా ఉండేవిధంగా అందుబాటులోకి తెచ్చుట గురించి అయ్యా పై విషయం అనుసరించి తమరికి తెలియపరచడం ముఖ్య విషయం ఏమనగా పోతురాజు సుధీర్ చిట్టి గిద్ద గ్రామం వికారాబాద్ జిల్లాకు చెందిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంఘం జిల్లా అధ్యక్షుడను అని మీకు తెలియజేయుటకు సంతోషిస్తూ మన మండలంలో పరిధిలో ఎన్నో సంవత్సరాల క్రితం వికలాంగుల అవసరార్థం నిర్మితమై ఉన్న వికలాంగుల భవనం ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న కారణంగా మన మండల పరిధిలోని వివిధ సమస్యలపై చర్చించుకునేందుకు మరియు సంఘం సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు మన మండల పరిధిలోని వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ రోడ్డు పక్కల సమావేశం ఏర్పాటు చేసుకునే దుస్థితి దాపరించింది కావున ఇట్టి విషయంపై తమరు వెంటనే స్పందించి ప్రభుత్వం వికలాంగుల అవసరార్థం నిర్మించిన వికలాంగుల భవనాన్ని వికలాంగులకు అందుబాటులోకి తీసుకువచ్చి భవనాన్ని పునరుద్ధంచవలసిందిగా కోరుకుంటూ కృతజ్ఞతలతో ఈ యొక్క కార్యక్రమంలో మోదిన్ , దనరాజు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు నైట్ స్టడీకి అందుబాటులో ఉండాలి



రాజవొమ్మంగి,రంపచోడవరం,(జనం రిపోర్టర్) :ఏజెన్సీ లోను గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో నైట్ స్టడీ ఉపాధ్యాయులు సకాలంలో విద్యార్థులకు అందుబాటులో ఉండాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు సోమవారం రాత్రి రంపచోడవరం మండలం ముసురుమిల్లి గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నైట్ స్టడీకి సంబంధించిన ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలలకు హాజరై త్వరలో జరగబోవు పరీక్షలకు విద్యార్థులకు ఒకటికి రెండుసార్లు పాఠాలు చదివించి రాయించాలని ఆయన అన్నారు. చదువులో బాగా వెనకబడ్డ విద్యార్థులు ఎవరైనా ఉన్నాయెడల అటువంటి వారిని గుర్తించి బాగా చదివించాలని ఆయన అన్నారు. ఈరోజు విద్యార్థులకు సరఫరా చేసే ఆహార పదార్థాలు మెనూ అమలు చేసింది లేనిది ఆయన ఆరా తీశారు.

## ఎంబిబిఎస్ పట్టాలు తీసుకొన్న కవలలు




రాజవొమ్మంగి, (జనం రిపోర్టర్) :మండలం తంటికొండ పంచాయితీ ఎర్రంపాడు గ్రామానికి చెందినముర్ల రాము (కాకినాడ జిల్లా రవాణా శాఖలో పరిపాలన అధికారిగా) భార్య సత్యవతి లకు మొదటి సంతానంగా 2000 సంవత్సరంలో ఇద్దరు కవలలకు జన్మనిచ్చారు.వీరుల 1) సౌజన్య 2) శరణ్య లు చిన్ననాటి నుండి ఇంటర్ వరకు కలిసి చదువుకున్నారు.2019 సంవత్సరంలో నీట్ పరీక్షల్లో సత్తా సాటారు. దీంతో ఇద్దరికీ ఒకటే ర్యాంకు రావడంతో కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో ఐదు సంవత్సరాలు మెడిసిన్ పూర్తి చేశారు ఈనెల రెండవ తేదీన ఆదివారం రంగరాయ మెడికల్ కాలేజ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ నరసింహ, విశిష్ట అతిథులుగా జి జి హెచ్ సూపర్డెంట్ లావణ్య కుమారి, రంగరాయ మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్, డాక్టర్ శశి, డాక్టర్ మాధవి దేవి చేతుల మీదుగా ఎం బి బి ఎస్ పట్టాలను సౌజన్య, శరణ్యలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## దళిత పార్లమెంట్ స్పీకర్ స్వర్గీయ జిఎంసి బాలయోగి 23వ వర్ధంతి సందర్భంగా



పెదకాకాని (జనం రిపోర్టర్) :స్థానిక పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు 03.03.2025 సోమవారం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం దళితుల కోసం పోరాడిన దళిత బిడ్డ తొలి దళిత పార్లమెంట్ స్పీకర్ స్వర్గీయ జిఎంసి బాలయోగి గారి 23వ వర్ధంతి కార్యక్రమమును నిర్వహించి వారికి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొ ల్లెద్దు సుశీలరావు మాట్లాడుతూ దళితులను అన్ని విధాల ఆదరించే వారికి ఉన్నత పదవులను ఇచ్చినది తెలుగుదేశం పార్టీ అని మరి విద్యావంతుడు అయినటువంటి జిఎంసి బాలయోగి గారికి మరి అత్యున్నతమైనటువంటి పార్లమెంటు స్పీకర్ పదవిని ఇచ్చి దళితులను గౌరవించడం జరిగింది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ గా ప ప్రతిభ భారత్ ని నియమించే గౌరవించింది మరి దళితులకి అనేక పథకాలు ప్రవేశపెట్టి వారిని ఆర్థికంగా సామాజికంగా మరి వారికి అండ దండ గా ఉంది చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ అని అన్నారు అదే విధంగా గత ప్రభుత్వంలో మరి దళితులను అణిచివేయటమే కాకుండా వారికి సంబంధించిన 27 సంక్షేమ పథకాలను తీసివేసి దళితులను అణగా తొక్కింది వైసిపి ప్రభుత్వం కాదా అని చెప్పి అన్నారు అదేవిధంగా అంబేద్కర్ గారి పేరుని విదేశీ విద్య పథకం కు పెట్టి ఆయన ను గౌరవిస్తే విదేశీ విద్యకు అంబేద్కర్ గారి పేరు తీసివేసి జగన్ పేరు పెట్టుకున్నది నిజం కాదా అని చెప్పి అన్నారు ఈ రోజున చాలామంది మాట్లాడుతున్నారు దళితుడు అయినటువంటి సిఐడి డీజి సునీల్ కుమార్ ని తెలుగుదేశం పార్టీ సస్పెండ్ చేసింది అని అంటున్నారు ఏ రోజు అయినా సిఐడి డీజి సునీల్ కుమార్ జగన్ ప్రభుత్వం లో దళితులకు అన్యాయం జరుగుతుంటే బయటకు వచ్చి మాట్లాడ లేదు మరి డాక్టర్ సుధాకర్ ని పడరెక్కలు విడగొట్టి ఎర్రని ఎండలో రోడ్డుమీద పడుకోబెట్టినప్పుడు ఇప్పుడు ప్రశ్నించే ఈ సాక్షి పేపర్ సాక్షి ఛానల్ దానికి సంబంధించిన వైసీపీ నాయకులు ఆరోజున ఎక్కడ తలకాయ పెట్టుకున్నారని చెప్పి అడుగుతున్నాం అని అన్నారు అదేవిధంగా ఐదు సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి కోర్టుకు వెళ్లకుండా ఒక దళితుడైన శ్రీనివాస్ కోడి కత్తి శ్రీనివాస్ ని అన్యాయంగా ఐదు సంవత్సరాలు జైలు లో ఉంచి ఇబ్బంది పెట్టింది జగన్మోహన్ రెడ్డి కాదా ఆ రోజున ఈ నోరులన్ని ఎక్కడికి పోయినాయి అని అన్నారు ఒక దళితుడైన డ్రైవర్ని చంపి డోర్ డెలివరీ ఇస్తే ఆ రోజున ఈ వైసీపీ నాయకులందరూ ఎక్కడ కలుగులో దాక్కున్నారని ఒక సి ఐ డి %ణ +% విరుద్ధంగా పనిచేశాడని తీసివేస్తే ఇవాళ గగ్గోలు పెడుతున్న ఈ వైసీపీ నాయకులు, వైసిపి సానుభూతిపరులకి నేను అడుగుతా ఉన్నాను సిఐడి డీజీ సునీల్ కుమార్ ఉద్యోగం మాత్రమే సస్పెండ్ చేశారు మరి గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అనేకమంది దళితుల ప్రాణాలను మరి ఆ రోజున వైసిపి ప్రభుత్వంపొట్టన పెట్టుకున్నప్పుడు ఈ చోటామోటా నాయకులు ఎందుకు మాట్లాడలేదని అన్నారు పొన్నూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఆత్మకూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ సుధాకర్ రెడ్డి దళిత ప్రాణం కాదా డ్రైవర్ సుబ్రహ్మణ్యం దళితుడు కాదా అదేవిధంగా అనేకమైనటువంటి దళితుల ప్రాణాలను వైసీపీ ప్రభుత్వం పొట్టను పెట్టుకున్నప్పుడు ఆరోజున అధికారంలో ఉన్న దళిత మంత్రులుగానే దళిత ఎమ్మెల్యేలు గానీ ఎందుకు నోరు విప్పలేదని అన్నారు పెదకాకాని మండల ఎస్సీ సెల్ నాయకులు రాచపూడి మరియు దాసి మాట్లాడుతూ దళితులను ఆదరించినది గాని వారి అభివృద్ధిని గాని మరి సంక్షేమాన్ని చూసింది చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు బండ్లమూడి లాజరు. విజయ్ బాబు అనగానే గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కొక్కమల్ల మల్లికార్జునరావు బుల్ల చుక్క రావు ఉమామహేశ్వరరావు మొదలగువారు పాల్గొన్నారు

## ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రశాంత వాతావరణం కలిగించాలి

### పిఓ కట్టా సింహాచలం




రాజవొమ్మంగి,అడ్డతీగల (జనం రిపోర్టర్) :ఏజెన్సీలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం కలిగించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాజవొమ్మంగి ఏపిఆర్ బాలికల జూనియర్ కాలేజీ,అడ్డతీగల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలో అన్ని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు మంచి వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా వెలుతురు,ఫ్యాన్లు, త్రాగునీరు ఎక్కడికి అక్కడ ఏర్పాటు చేయాలని తెలియజేశారు ఏజెన్సీలో పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్ష సమయానికి ముందుగా సంబంధిత పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరు అవ్వాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా ఎటువంటి ఇబ్బందులకు తావు లేకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా. రాజవోమంగి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ ఈ ఆస్పత్రికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి సంబంధిత వ్యాధులకు ఉచిత మందులు రోగులకు అందజేయాలని ఆయన అన్నారు. ఈ ఆసుపత్రిలో ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది, ఎంతమంది సిబ్బంది ఉన్నది. ప్రతిరోజు ఎంతమంది రోగులు ఈ ఆస్పత్రికి వచ్చుచున్నది అదేవిధంగా ఈ ఆసుపత్రి పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది ఆయన ఆరా తీశారు.

## రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై తాసిల్దార్ కార్యాలయంలో సిపిఎం ఆందోళన

- సర్వే పేరుతో న్యాయాన్ని తుంగలో తొక్కొద్దు!
- న్యాయం చేసే వరకు మా పోరాటం ఆగదు!
- రైతన్న కష్టానికి రెవెన్యూ నిర్లక్ష్యం ఎందుకు?



దేవనకొండ -(జనం రిపోర్టర్) : దేవనకొండ మండలంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా సోమవారం సిపిఎం నాయకులు తాసిల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా నాయకులు బి. వీరశేఖర్, మండల కమిటీ సభ్యులు అశోక్, మహబూబ్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో, రెవెన్యూ అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.తెర్నేకల్ గ్రామానికి చెందిన రైతు మా భాష భూమి (సర్వే నం. 381/1)లో 7 ఎకరాల్లో 27 సెంట్లు హంద్రీనీవా కాలువ కింద పోయింది. మిగిలిన 6 ఎకరాల 63 సెంట్లు పట్టాదారు పాసుబుక్కులో నమోదు చేయాల్సిన స్థానంలో, రీ-సర్వే పేరుతో కేవలం 6 ఎకరాల 30 సెంట్లు మాత్రమే రికార్డులో చూపారు. మిగిలిన 33 సెంట్లు మరో రైతుకు తప్పుడు రీతిలో ఎక్కించారని ఆరోపించారు.ఇక సర్వే నం. 382-%ూ%లో 1.50 ఎకరాల్లో 50 సెంట్లు హంద్రీనీవా కాలువలోకి వెళ్లినప్పటికీ, ఆ భూమికి సరైన పరిహారం ఇవ్వకుండానే ఆన్లైన్ రికార్డులో తొలగించారని సిపిఎం నాయకులు ఆరోపించారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య ధోరణితో నష్టపోయిన రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యను పరిష్కరించాలంటూ రెవెన్యూ కార్యాలయం చుట్టూ పలుమార్లు ప్రదక్షణలు చేసినా, అధికారులు స్పందించలేదని సిపిఎం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వేయర్, విఆర్ఓ నిర్లక్ష్యంతోనే రైతుకు అన్యాయం జరిగింది అని ఆరోపిస్తూ, తక్షణమే తాసిల్దార్ కార్యాలయంలో బైఠాయించారు.సిపిఎం నాయకుల నిరసనతో అధికార యంత్రాంగం కదిలింది. జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున అక్కడికి వచ్చి సమస్యను మంగళవారం పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నాయకులు తాత్కాలికంగా నిరసన విరమించారు.

## ఎంపిడిఓ కార్యాలయం వద్ద కొండపల్లి గ్రామస్తులు ధర్నా



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్) :అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని కొండపల్లి గ్రామంలోని ఎంపిపి పాఠశాలలో 3,4,5, తరగతుల్లో విద్యార్థులు లేరని నెపంతో ఈ పాఠశాలను వేరే గ్రామంలో విలీనం చేయడం భావ్యం కాదని సోమవారం కొండపల్లి గ్రామస్తులు,విద్యార్థులు తల్లిదండ్రులు స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు అనంతరం పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని మండల ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు అందజేశారు ఈ కార్యక్రమంలో కొండపల్లి సర్పంచ్ జగన్నాథం,విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## నార్పల మండలంలోని చామలూరు గ్రామ సచివాలయ కార్యదర్శి కి

### ఇల్లు లేని వారికీ ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టించాలి అని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగినది.




నార్పల మండల(జనం రిపోర్టర్) : కార్యదర్శి గంగాధర మాట్లాడుతూ! మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే అమలు జరపాలి.బాబుగారు అధికారం కోసం సూపర్ సిక్స్ అమలు జరుపుతామని చెప్పడం జరిగినది. సూపర్ సిక్స్ లోని ఒకటైన హామీ పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు మా ప్రభుత్వం అధికారం కొచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి హామీ ఇవ్వడం జరిగినది. చెప్పిన హామీలు వెంటనే అమలు జరపాలి, ఇప్పుడు పెరిగిన నిర్మాణ రేట్లు దృష్టిలో ఉంచుకొని ఇసుక, ఇనుము, ఇటుక, కంకర ఇంటి లబ్ధిదారులకి ప్రభుత్వమే ఉచితంగా అందించి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో.మండల కార్యదర్శి సాకే.గంగాధర సహాయ కార్యదర్శి చాపల రామాంజి పార్టీ సీనియర్ నాయకుడు సుధాకర్ ఉమాపతి నారాయణప్ప సూరి కుల్లాయమ్మ అరుణమ్మ ఇంద్ర రమాదేవి కిష్టయ్య బాలయ్య తదితరులు పాల్గొన్నారు



# ఆహ్లాదమే నిండా ఎల్ల కొండ...!!

అద్భుత కళాఖండాలతో ఆలయ నిర్మాణం....!!

ఎటు చూసినా ఆహ్లాదకర వాతావరణం...!!

కొలిచిన వారికి కొంగు బంగారం...!,

వారం రోజుల పాటు పార్వతీ పరమేశ్వరుల కనివిని ఎరుగని బ్రహ్మోత్సవాలు...!

5 వ తేదీ నుంచి 12 వరకు ఉత్సవాలు...!





















వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ (జనం రిపోర్టర్) :ఆది దంపతులకు నిలయమైన అందమైన ప్రకృతి నడుమ ఆధ్యాత్మిక క్షేత్రంగా విలసిల్లుతూ ..అద్భుతమైన కట్టడాలతో అలనాటి కాకతీయ కళా వైభవానికి ప్రతిరూపంగా నిలుస్తూ... చరిత్రకు నిలువెత్తు సాక్ష్యంగా ఎన్నో జ్ఞాపకాలకు మధుర ఘట్టాలను తనలో దాచుకున్న గొప్ప పుణ్యక్షేత్రం ఎల్లకొండ శ్రీ పార్వతీ పరమేశ్వరుల దేవాలయం...

### కొలిచిన వారికి కొంగు బంగారం...

ఎల్లకొండ గుట్టపై వెలసిన పార్వతీపరమేశ్వరులు కొల్చిన వారి కోరికలు తీర్చే కొంగు బంగారంగా నిలుస్తోంది. నిత్యం వందల సంఖ్యలో భక్తులు పార్వతీ పరమేశ్వరులను దర్శించుకొని తమ ముడుపులు, మొక్కలను చెల్లించుకున్నారు. పార్వతీ పరమేశ్వరులను దర్శించుకున్న వారికి వారి కోరికలు తప్పక నెరవేరతాయని ఇక్కడి ప్రజల నమ్మకం. పార్వతీ పరమేశ్వరుల ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తలపిస్తూ భక్తులకు, విహార యాత్రికులకు మానసిక ప్రశాంతతతో పాటు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తుంది.

### వెయ్యేళ్ల చరిత్ర...!!

ఈ ప్రాంతంలో జైనులు బౌద్ధులు ఎక్కువ నివసించేవారని తెలుస్తున్నది. గుట్టపై కనిపించే జైన విగ్రహాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 12వ శతాబ్దంలో పొట్ల చెరువు ప్రస్తుతం పటాన్ చెరువు పరిపాలించే రాజు జైన మతాన్ని అవలంబించే వాడు తన భార్య వీరశైవ వీరిద్దరి మధ్య చెలరేగిన కలహాలు విపరీతాలకు దారి తీశాయనీ చరిత్రకారులు చెబుతున్నారు. ఇరువర్గాలకు చెందిన పండితులకు మధ్య పాండిత్య పోటీలు నిర్వహించి, ఓడిన వర్గం రాజ్యాన్ని వదిలి వెళ్లాలని షరతులు పెట్టుకున్నారట ఈ దంపతులు.ఈ పోటీల్లో వీరశైవులు విజయం సాధించడంతో ఒప్పందం ప్రకారం అక్కడ నుంచి వెళ్ళిపోయారు. జైనుల స్థావరాలఅన్నింటినీ వీరశైవులు చేజిక్కించుకున్నారు.అంతేకాదు వారికి సంబంధించిన విగ్రహాలను నిర్మాణాలను ధ్వంసం చేశారని ప్రచారం కూడా ఉంది. గుట్టపై ధ్వంసమైన కనిపించే జైన విగ్రహాలు ఊరి మధ్యలో శిథిలావస్థకు చేరిన శంభు లింగేశ్వరాలయం దీనికి ప్రత్యక్ష సాక్ష్యంగా చెబుతారు గ్రామస్థులు. ఆ సమయంలో ఇక్కడికి వచ్చిన సుగ్గలదేవి శైవ మత అభివృద్ధికి నాంది పలికినట్లు వారు చెప్పారు.

### కాకతీయుల కళాభవం....!!

కాకతీయులు మొదట జైనులు అనంతరం వారు శైవులుగా మారారు. ఊరి మధ్యలో ఉన్న పురాతన శంభు లింగేశ్వర ఆలయం కాకతీయుల కళా వైభవానికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తుంది. ఆలయం నిర్మాణ శైలి అచ్చం ఓరుగల్లులోని రామప్ప దేవాలయాన్ని తలపించడం సరైన పర్యవేక్షణ లేకపోవడంతో అద్భుత మందిరం శిథిలావస్థకు చేరిపోవడం బాధాకరం. ఆలయం బయట అద్భుతంగా చెక్కబడిన నాగ దేవత శిల్పాలు పడి ఉన్నాయి. స్తంభాలు చెక్కిన తీరు వాటిపై అద్భుతమైన నెలకొల్పిన శైలి కాకతీయులు ఈ దేవాలయ నిర్మాణం పై తీసుకున్న శ్రద్ధను ప్రస్ఫుటంగా తెలియజేస్తున్నది..

### కొండే హద్దు...!!

ఎలా అంటే హద్దు. కొండ అంటే గుట్ట. గుట్టనే హద్దుగా కలిసిన ఊరు కాబట్టి... దీనికి ఎల్లకొండ అనే పేరు వచ్చినట్లు స్థానికులు చెప్పారు. పార్వతీపరమేశ్వరులు కొలువై ఉండే కైలాసాన్ని వెండికొండగా ఆదిదంపతులు వెలిసినందునే ఈ ఊరిని వెండికొండగా కూడా పిలిచినట్టు తెలుస్తున్నది

### శ్రీశైలం దాకా సొరంగం...!!

గుట్టపై అమ్మవారి ఆలయం పక్కనే ఒక సొరంగం ఉంది. రెండు ద్వారాలు కలిసిన ఈ సొరంగం గురించి చాలా కథలు ప్రచారంలో ఉన్నాయి. ఇది సంగారెడ్డి జిల్లా మాందపురం పార్వతి పరమేశ్వర గుట్ట వరకు ఉందని, శ్రీశైలం వరకు మరోదారి ఉన్నదని పెద్దలు చెప్పేవారట. అయితే మనిషి పాకుతూ వెళ్ళ గలిగే అంత సందు మాత్రమే ఉన్న సొరంగంలోకి 4 అడుగుల దూరానికి మించి ఎవ్వరు ముందు కెళ్లేసహాసం చేయలేదట. అయితే ఆత్మ రక్షణ కోసం అప్పటి పాలకులు ఆ సొరంగాన్ని తవ్వించి ఉంటారని చరిత్రకారులు చెబుతున్నారు.

### ఈ ఆలయం ఎక్కడ ఉంది... ఎలా వెళ్లాలి....?

వికారాబాద్ నుండి సుమారు 25 కిలోమీటర్లు, శంకర్ పల్లి నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఈ గ్రామానికి హైదరాబాద్ నుంచి రైలు మార్గం లేదా రోడ్డు మార్గం ద్వారా శంకర్ పల్లి, వికారాబాద్ చేరుకుని అక్కడనుంచే బస్సుల్లోనూ, ఆటోల్లోనూ వెళ్లవచ్చు. వికారాబాద్ జిల్లా నవాబ్ పేట మండల కేంద్రం నుంచి ఎల్లకొండ గ్రామానికి రవాణా సౌకర్యం ఉంటుంది. శంకర్ పల్లి రైల్వే స్టేషన్ లో దిగి పదిహేను కిలోమీటర్లు ఆటో లేదా బస్సు ద్వారా చేరుకోవచ్చు. ఒకప్పటి రంగారెడ్డి జిల్లా, నేటి వికారాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామం ఎల్లకొండ. మారుమూల గ్రామం అంటే చిన్న పల్లెటూరు ఏం కాదు. ఒకప్పుడు చుట్టుపక్కల నాలుగైదు గ్రామాలను తన హద్దుల్లోనే కలిపేసుకున్న మేజర్ గ్రామ పంచాయతీ ఎల్లకొండ. ఎన్నో రాజ వంశాల ఏలుబడిలో సిరి సంపదలతో తులతూగింది.

### ఉత్సవాల వివరాలు...!!

26 న ఉదయం 8 గంటల నుంచి స్వామివారి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, ధ్వజారోహణం, అఖండ దీపారాధన రాత్రికి జాగరణ, భజనలు చేస్తారు. 5న రుద్రాభిషేకం, బిల్వార్చన, అమ్మవారికి పుష్పార్చన రాత్రి 9 గంటలకు నందివాహన సేవ. 6న అభిషేకం, శివ సహస్ర నామార్చన, అమ్మవారికి కుంకుమార్చన,రాత్రికి శేషవాహన సేవ. 7న అష్టమి స్వామివారికి, అమ్మవారికి నిత్యార్చనలు,8న నాలుగు గంటలకు పల్లకి సేవ 6 గంటలకు అగ్నిగుండం మహోత్సవం 8న ఉదయం ఎనిమిది గంటలకు రుద్రాభిషేకం,అమ్మవారికి విశేషార్చనలు, 11:00 నుంచి శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం. 9న ఉదయం 8 గంటల నుంచి అభిషేకాలు, అర్చనలు సాయంత్రం 6 గంటలకు కలశరోహణం, గుమటం ఎక్కించుట.10న తెల్లవారుజామున 4 గంటలకు రథోత్సవం, ఉదయం 8 గంటల నుంచి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి లలిత సహస్ర నామార్చన.11న నిండు జాతర 12న నాగవల్లి (నాగవల్లి) కార్యక్రమాలు జరుగుతాయని దేవాలయ అర్చకులు తెలిపారు.

### అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాం...

### ఆలయ ధర్మకర్తల మండలి పట్లోళ్ల భరత్ రెడ్డి....

ఉత్సవాలకు కొన్ని వేల మంది భక్తులు తరలి వస్తారని ఎల్లకొండ శ్రీ పార్వతీ పరమేశ్వరుల ఆలయ ధర్మకర్తల మండలి పట్లోళ్ల భరత్ రెడ్డి అన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వారం రోజుల పాటు నిత్యం వేలమంది భక్తులు వస్తారని చెప్పారు. కరోనా మహమ్మారి దృశ్య భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలని వారన్నారు.

### ప్రధాన అర్చకులు- మడుపతి నాగేశ్వరయ్య స్వామి....

జైనులు బౌద్ధులు కాలంనాటి ఎన్నో ఆధారాలు మా ఊరిలో కనిపిస్తున్నాయి. ఇక్కడ తవ్వకాలు జరిపిన శివలింగాలు,శిల్పకళాలు బయటపడుతున్నాయి. మరింత లోతైన వయక్తమవుతున్నాయి .పరిశోధన జరిపేందుకు పురావస్తుశాఖ అధికారులు చొరవ చూపాలి. ఈ పుణ్యక్షేత్రం కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలుస్తుంది.

### గొప్ప చరిత్ర గల పుణ్యక్షేత్రం...

### రావుగారి వెంకట్ రెడ్డి...

గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ సభ్యులు..ఎల్లకొండ గ్రామం మా గ్రామంలో ఉన్న పార్వతీ పరమేశ్వరుల ఆలయం గొప్ప పుణ్యక్షేత్రంగా చెప్పుకోవచ్చు. మా గ్రామంలో హద్దుగా ఉన్న గుట్టపై వెలసిన శివాలయానికి వెయ్యేళ్లకి పైగా చరిత్ర ఉంది.ఇక్కడ బయల్పడిన గృహాలు విగ్రహాల గురించి అధ్యయనం చేస్తే ఊరి చరిత్ర మరింత తెలిసే అవకాశం ఉంది.

### కొలిచిన వారికి కొంగు బంగారం...

### సుమలత మాణిక్య రెడ్డి...మాజీ ఎంపీటీసీ..

ఎల్లకొండ పార్వతీ పరమేశ్వర ఆలయం కొలిచిన వారి కోరికలు తీర్చే కొంగు బంగారంగా నిలుస్తోంది. పార్వతీ పరమేశ్వరులను దర్శించి కొని తమ ముడుపులు,మొక్కులు చెల్లించుకుంటారు. ఎటు చూసినా పచ్చని చెట్లు పంటపొలాలు ఆహ్లాదకరమైన వాతావరణం ఎత్తైన గుట్టపై పార్వతీపరమేశ్వరులు వెయ్యేళ్ళ క్రితం కొలువుదీరారు అని గ్రామస్తులు చెబుతుంటారు.

## పాఠశాలల్లో ప్రహరీగోడల నిర్మాణాలు చేపట్టాలని

### , మౌలిక సదుపాయాల కల్పనపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ,ని కోరిన ఎమ్మెల్యే శింగనమల బండారు శ్రావణి శ్రీ



సింగనమల(జనం రిపోర్టర్) :ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటము ఆడిందని పేర్కొన్నారు. నాడు-నేడు కార్యక్రమం కింద కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, పనులు పూర్తి చేయకుండా సగంలో ఆపేసారని తెలిపారు. స్కూల్స్ కు వైసీపీ పార్టీ రంగులు వేసి నిధులన్నీ దుర్వినియోగం చేశారు. శింగనమల నియోజవర్గంలోని ప్రభుత్వ స్కూళ్లలో దాదాపు 35 స్కూళ్లకు కాంపౌండ్ గోడలు లేవని పేర్కొన్నారు. కొన్ని స్కూళ్లకు గోడలు ఉన్న లేనట్లే నని, ఎందుకంటే ఆ గోడలు ఎప్పుడు ఏ టైం కు కూలిపోతాయో తెలియని పరిస్థితి దాపురించిందని చెప్పారు. ముఖ్యంగా కేజీబీ గర్ల్స్ స్కూల్లలో కనీసం 5 అడుగుల ప్రహరీ గోడలు, ఫెన్సింగ్ లేకపోవడంతో ఆకతాయిలు జూదము ఆడడం, మద్యం సేవించే పరిస్థితితో బాలికలకు రక్షణ లేదని వాపోయారు. పాఠశాల ఆవరణంలో కుక్కలు, పాములు, పశువులు సంచరిస్తూ, కాంపౌండ్ లో అపరిశుభ్రత నెలకొందన్నారు. వర్షాకాలంలో చెత్తా చెదరాలతో కూడిన నీరు పాఠశాల ఆవరణంలోకి రావడంతో విద్యార్థులు అనారోగ్యానికి గురి కావడం జరుగుతుందని అన్నారు. ఇలాంటి మౌలిక సదుపాయాలు లేనందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికి ఆసక్తి చూపడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో స్కూల్ కాంపౌండ్ వాల్స్ ఎ కాకుండా, డ్రింకింగ్ వాటర్ సౌకర్యం, టాయిలెట్స్ ఏర్పాటు, అలాగే భద్రత కొరకు సీసీ కెమెరాలు, సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సభాపతి ద్వారా విద్యా శాఖ మంత్రి లోకేష్ ,ని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కోరారు.ముఖ్యంగా దేశంలో నే మొట్టమొదటి సరిగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్ లో ఏర్పాటు చేసి, విద్యార్థుల తల్లిదండ్రులు ద్వారా సమస్యలు తెలుసుకునేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, విద్యా శాఖ మంత్రి లోకేష్ ,కి సభాపతి ద్వారా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అభినందనలు తెలియజేశారు.

## తీవ్ర నీటి సమస్యతో విలవిలలాడుతున్న పులసలనూతల గ్రామ ప్రజలు...







నార్పల(జనం రిపోర్టర్) :మండలం, పులస నూతల గ్రామం,అధికారులకు మరియు నాయకులకు తెలియజేయడమేమనగా పులసలనూతల గ్రామస్తులు నీటి సమస్యతో చాలా ఇబ్బంది పడుతున్నారు. కనీసం రోజుకు ఒకసారైనా కుళాయి నీళ్లు వస్తే బాగుండు అవి కూడా రాకుండా పోయాయి అని వాపోతున్నారు. నీటి కోసం ఎక్కడెక్కడో బోరు ల నుంచి తీసుకురావడానికి ఇబ్బంది పడుతున్నారు . ఆ పంచాయతీ నీళ్లు వదిలే అతను కూడా సక్రమంగా నీళ్లు వదలడం లేదు. అందరు నాయకులు ఓట్లు అడగడానికి వస్తారు... ఇలాంటి సమస్యలు వచ్చిన టైంలో మమ్మల్ని ఆదుకునే వాళ్లు కరువయ్యారని పులసలనూతల ప్రజలు వాపోతున్నారు. దయచేసి మా బాధని అర్థం చేసుకొని నీటి సమస్యను తీర్చాలని పులుసల నూతల గ్రామస్తులు కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వం దళితులపైనే కక్ష సాధింపు చర్యలులి




పెదకాకాని(జనం రిపోర్టర్) :తీవ్రంగా ఖండించి నిరసన తెలిపిన దళిత సంఘాలపెదకాకానిదళిత జాతి పివి సునీల్ కుమార్ డిజి ని ఎటువంటి ఆధారాలు లేకుండా కూటమి ప్రభుత్వం కావాలనే డీజీపీ హొదా రాకుండా కక్ష సాధింపు చర్యలు చేపట్టిందని బడుగు, బలహీన వర్గాల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంతేటి యలమందరావు ఆరోపించారు. సోమవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో పెదకాకాని సెంటర్ లో ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ దళిత సంఘాల వారు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎం జిల్లా అధ్యక్షులు బండ్లమూడి చక్రి, కన్వీనర్ పి. భిక్షాలు, ఏఐఎం జిల్లా జోనల్ ఇన్చార్జి మధిర శేషయ్య, బి. పెద రంగయ్య, యేసు పాదం, రమేష్, రవి, చందు, చిన్న వెంకయ్య, శాంతిరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సినిమా చిత్రం

## 'ఛావా' తెలుగు ట్రైలర్: గూస్‌బంప్స్ పక్కా!




ఛత్రపతి శంభాజీ మహారాజ్ వీరత్వాన్ని అత్యద్భుతంగా ఆవిష్కరించిన ఛావా సినిమా హిందీలో ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. విక్కీ కౌశల్ శంభాజీ పాత్రలో నటించిన ఈ చిత్రం, విడుదలైనప్పటి నుండి సెన్సేషన్ క్రియేట్ చేసింది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి హిందీలో అద్భుతమైన స్పందన లభించింది. ఇప్పటికే బాక్సాఫీస్ లెక్క రూ.500 కోట్లను దాటడం విశేషం. దేశవ్యాప్తంగా అద్భుతమైన క్రేజ్ రావడంతో పాటు రీజినల్ లాంగ్వేజ్ లలో కూడా సినిమాను విడుదల చేయాలని సినిమాపై యూనిట్ పై ఒత్తిడి పెరిగింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో కూడా శివాజీ మహారాజ్ కు అభిమానులు ఉన్నారు. ఇక ఆయన వారసుడి జీవితాన్ని వెండితెరపై చూడాలని బలంగా కోరుకున్నారు. ఇక వారి కోరిక మేరకు ఇప్పుడు ప్రముఖ గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా చావా సినిమాను తెలుగులో విడుదల చేసేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా, ఈ చిత్ర తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. తెలుగు ట్రైలర్ చూస్తే, సినిమాపై అంచనాలు మరింత పెరిగిపోతాయి. ముఖ్యంగా ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితకథ, ఆయన వీరోచిత పోరాటాలు తెలుగు ప్రేక్షకులను సైతం ఎంతగానో ఆకట్టుకునేలా ఉన్నాయి. విక్కీ కౌశల్ శంభాజీ మహారాజ్‌గా నటించిన తీరును చూస్తుంటే నిజంగానే అప్పుడు మన ముందున్న మహారాజ్ కనిపిస్తున్నట్లు అనిపిస్తుంది. ఇక రష్మిక మందన్నా శంభాజీ సతీమణి యేసుభాయి పాత్రలో కనిపించి మరోమారు తన మినరల్ పెర్ఫార్మెన్స్‌ను చూపించారు. ఇక 'ఔరంగజేబ్' పాత్రలో అక్షయ్ ఖన్నా కనిపించిన విధానం ఈ సినిమాలో మరో హైలెట్. ఈ ట్రైలర్‌లో చూపించిన యుద్ధ దృశ్యాలు, రాజకీయ మర్మాలు, కుటుంబ బంధాలు, వీరత్వం..వంటి అంశాలు ఆసక్తిని కలిగిస్తున్నాయి. శంభాజీ కథను తెలుగులో చూడాలి అని ఎదురుచూస్తున్న జనాలకు ఇప్పుడు ఈ ట్రైలర్ మరింత హైప్ క్రియేట్ చేసింది. ఇక సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. సాంగ్స్ ను కూడా తెలుగులో అద్భుతంగా ప్రజెంట్ చేసినట్లు అనిపిస్తోంది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌లో ఏఆర్ రెహ్మాన్ మ్యూజిక్ ఈ విజువల్స్‌ను ఇంకాస్త ఎలివేట్ చేసింది. ముఖ్యంగా కొన్ని డైలాగులు గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. తెలుగు డబ్బింగ్ కూడా అద్భుతంగా పేలింది. సాధారణంగా ఇలాంటి పీరియాడిక్ మూవీస్‌కి డబ్బింగ్ సహజంగా ఉండకపోతే, ప్రేక్షకులు అంతగా కనెక్ట్ కాకపోవచ్చు. కానీ 'ఛావా'కి మాత్రం సరిగ్గా కుదిరిన డైలాగ్ డెలివరీ, ప్రాస యథాతథంగా ఉండటంతో సినిమా నేటివిటీ కోల్పోకుండా, సహజత్వాన్ని నింపింది. తెలుగు ప్రేక్షకులు ఇలాంటి చారిత్రాత్మక కథలను ఎంతో ఇష్టపడతారు. 'ఛావా' కూడా అదే తరహాలో అద్భుతమైన విజయం సాధించే అవకాశాలు ఉన్నాయి. ఛత్రపతి శంభాజీ మహారాజ్ గురించి తెలియని వారికీ, ఆయన పోరాట వైభవాన్ని గురించి వివరించే ఒక అద్భుతమైన కాంటెంట్ మూవీ ఇది. ఈ చిత్రాన్ని మార్చి 7న తెలుగులో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు.

## భర్తతో లావణ్య క్యూట్ పోజ్

సొట్టబుగ్గల సుందరి లావణ్య త్రిపాఠి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందాల రాక్షసి మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన లావణ్య, మొదటి సినిమాతోనే నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. దీంతో తర్వాత అమ్మడికి వరుస పెట్టి అవకాశాలొచ్చాయి. అంతరిక్షం సినిమా టైమ్ లోనే మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తో లావణ్య ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటు రహస్యంగా ప్రేమించుకున్న లావణ్య- వరుణ్ గతేడాదిలో పెళ్లి ద్వారా ఒక్కటయ్యారు. ఇప్పుడు లావణ్య మెగా కోడలైపోయింది. పెళ్లి తర్వాత తన భర్త వరుణ్ తో కలిసి విదేశాలకు వెళ్తూ ఫుల్ ఎంజాయ్ చేస్తున్న లావణ్య, మొన్నా మధ్య మిస్ పర్ఫెక్ట్ సిరీస్ తో ప్రేక్షకుల్ని అలరించింది. రీసెంట్ గా సతీ లీలావతి మూవీని మొదలుపెట్టిన లావణ్య ఆ సినిమాను సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది. కెరీర్ స్టార్టింగ్ నుంచి గ్లామర్ పాత్రలు చేయని లావణ్య, ఇప్పుడు పెళ్లయ్యాక కూడా అలాంటి పాత్రలనే సెలెక్ట్ చేసుకుంటూ ముందుకెళ్తుంది. మలయాళ హీరో దేవ్ మోహన్ ఈ సినిమాలో లావణ్యకు జోడీగా కనిపించనున్నాడు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఇదిలా ఉంటే రీసెంట్ గా లావణ్య తన ఇన్‌స్టాలో ఓ ఫోటోను షేర్ చేసింది. ఆ ఫోటోలో లావణ్య తన భర్త



వరుణ్ తేజ్ తో కలిసి మెరిసింది. లావణ్య గోల్డ్ కలర్ డ్రెస్ లో మెరవగా, వరుణ్ వైట్ ప్యాంట్, బ్లూ షర్ట్ లో కనిపించాడు. ఈ ఫోటోలో లావణ్య వరుణ్ కౌగిలిలో ఒదిగిపోగా, ఫోటోలను చూసి మెగా ఫ్యాన్స్ మీ కపుల్ చాలా క్యూట్ గా ఉందంటూ కామెంట్స్ చేస్తూ లైక్స్ చేస్తున్నారు. లావణ్య షేర్ చేసిన ఈ ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుంది.

## ఆస్కార్స్- 2025: ప్రియాంక చోప్రా 'అనుజ'కు ఏమైంది?

97వ అకాడమీ అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈసారి భారతదేశం నుంచి లఘు చిత్రం - అనుజ - అవార్డ్ గెలుచుకోవడం ఖాయం అంటూ చాలా ప్రచారం సాగింది. గ్లోబల్ ఐకన్ ప్రియాంక చోప్రా నిర్మాతల్లో ఒకరిగా ఉండి ప్రచారం చేయడంతో అనుజకు బోలెడంత హైప్ వచ్చింది. ఉత్తమ లైవ్ యాక్షన్ లఘు చిత్రం కేటగిరీలో ఈ చిత్రం పోటీపడగా చివరి నిమిషంలో అవకాశం కోల్పోయింది. డచ్ సైన్స్ ఫిక్షన్ చిత్రం - ఐయామ్ నాట్ ఎ రోబోట్ -% ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును దక్కించుకుంది. ఈ విభాగంలో ది లాస్ట్ రేంజర్, ఎ లియెన్, ది మ్యాన్ హూ కుడ్ నాట్ రిమైన్ సైలెంట్ వంటి బలమైన పోటీ చిత్రాలు ఉన్నాయి. కానీ చివరికి %-%ఐయామ్ నాట్ ఎ రోబోట్ - విజేతగా నిలిచింది. ఐయామ్ నాట్ ఎ రోబోట్ లారా కథను తెరపై అందంగా ఆవిష్కరించింది. లారా CAPTCHA పరీక్షలలో పదే పదే విఫలమైన తర్వాత తనకు తానుగా ఒక వింతైన కొత్త నిజాన్ని కనుగొంటుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 2023లో నెదర్లాండ్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమైంది. ఐడెంటిటీ సహా సాంకేతికతపై ప్రత్యేకమైన దృక్పథంతో రూపొందించిన ఈ లఘు చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. 2024 అమెరికన్ హిందీ భాషా లఘు చిత్రం - అనుజ%-% ఇద్దరు సోదరీమణులు జీవన ప్రయాణానికి సంబంధించిన కథ. తత్వవేత్త నుండి ఫిలింమేకర్ గా మారిన ఆడమ్ జె.గ్రేవ్స్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సజ్దా పఠాన్, అనన్య షాన్‌భాగ్, నగేష్ భోంస్లే నటించారు. ఈ కథ తొమ్మిది సంవత్సరాల ప్రతిభావంతురాలైన అమ్మాయి అనుజ, ఆమె సోదరి పాలక్ జీవితాన్ని మార్చే అవకాశం గురించిన పోరాటం కథ. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పేద యువతుల పోరాటాలను తెరపై ఆవిష్కరించే ప్రయత్నమిది. దక్షిణాసియాకు చెందిన కళాకారిణి సుచిత్ర మట్టాయ్ ఈ చిత్రాన్ని నిర్మించారు. - అనుజ - 17 ఆగస్టు 2024న హెూలీషార్ట్స్ ఫిల్మ్ వల్‌లో న్ని నిర్మించారు. - అనుజ - 17 ఆగస్టు 2024న హెూలీషార్ట్స్ ఫిల్మ్ వల్‌లో ప్రీమియర్ అయింది. ఈ చిత్రం ఆస్కార్ అవార్డును ఫెస్టిదక్కించు కోలేకపోయినా కానీ,



ప్రతిష్టాత్మక అవార్డులలో నామినేషన్ పొందడం ప్రచారానికి కలిసొచ్చింది. నిర్మాతలు మిండీ కాలింగ్ - గునీత్ మోంగా కపూర్ మద్దతుతో ప్రియాంక చోప్రా జోనాస్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా ఈ చిత్రం తెరకెక్కింది.

## ఈ వారం బాక్సాఫీస్ క్లాష్ - హిట్ కొట్టేది ఎవరు?

టాలీవుడ్ బాక్సాఫీస్ గత వారం పెద్దగా హుషారు చూపించలేదు. మజాకా సినిమా యావరేజ్ టాక్‌తోనే సరిపోగా, శబ్దం, అగత్యా వంటి డబ్బింగ్ చిత్రాలు పూర్తిగా నిరాశపరిచాయి. ఇప్పుడు కొత్త వారం థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమైంది. పది వరకు సినిమాలు పోటీకి దిగుతుండగా, వాటిలో ఏదైనా హిట్ అవుతుందా లేదా అన్నదే ఆసక్తికరంగా మారింది.

చావా - ఆలస్యమైన రాక, కానీ బజ్ ఎక్కువే

హిందీలో సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ గా నిలిచిన చావా సినిమా తెలుగులోకి ఆలస్యంగా వస్తోంది. ఇది ఇప్పటికి 500 కోట్లకు పైగా వసూలు చేసి ఇండస్ట్రీ రికార్డ్స్‌ను తిరగరాసింది. కానీ ఆలస్యం అయిన డబ్బింగ్ సినిమాలకు ఎప్పుడూ రిస్క్ ఎక్కువే. ఇది మొదటివారంలో కనీసం ఓ మోత్తుగా వసూళ్లు సాధిస్తే, తర్వాత లాంగ్ రన్‌లో నిలబడే అవకాశం ఉంటుంది. ఈ సినిమాకు గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ కావడం కలిసి వచ్చే అంశం.

మలయాళం నుంచి 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ'

మలయాళ బ్లాక్‌బస్టర్ ఆఫీసర్ ఆన్ డ్యూటీ తెలుగులోకి అనువదించబడుతోంది. ఇందులో కుంచకో బోబన్, ప్రియమణి ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమా పోలీస్ బ్యాక్‌డ్రాప్‌తో మంచి థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కలిగి ఉంది. మలయాళ సినిమాలంటే తెలుగు ప్రేక్షకులకు మంచి క్రేజ్ ఉండటంతో, ఇది కొంతవరకు థియేటర్లలో నిలబడే అవకాశముంది.

కోలీవుడ్ నుంచి 'కింగ్స్టన్' - హారర్ థ్రిల్లర్

జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటించిన కింగ్స్టన్ సినిమాకు కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. సముద్రం నేపథ్యంలో హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రానికి ఇప్పటికే ప్రమోషన్లు బాగా చేస్తున్నారు. మ్యూజిక్ డైరెక్టర్‌గా కూడా పేరున్న జీవీ ప్రకాష్ నటన ఎలా ఉంటుందనేది చూడాలి. ఇదే సమయంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ తో ఈ సినిమా ప్రమోషన్‌ను భారీగా ప్లాన్ చేశారు.

తెలుగు లోకల్ సినిమాలు - నారి, రారాజు, పౌరుషం

ఈ వారం టాలీవుడ్ నుంచి నారి, రారాజు, పౌరుషం, వైఫ్ అఫ్ అనిర్వేష్, శివంగి, నీరుకుళ్ళ, 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ వంటి సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి. వీటిలో కొన్ని కొత్త కాన్సెప్ట్‌లతో వస్తుండగా, మరికొన్ని పూర్తిగా కమర్షియల్ ఫార్మాట్‌లో తెరకెక్కాయి. అయితే వీటికి ప్రమోషన్లు తక్కువగా ఉండటంతో, ఆడియన్స్‌ను ఎంతవరకు ఆకట్టుకుంటాయో చూడాలి.

రీరిలీజ్ హవా - 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' డామినేషన్

ఈ వారంలో విడుదల కానున్న అన్ని కొత్త సినిమాల కంటే ఎక్కువగా డిమాండ్ ఉన్న సినిమా సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు రీ-రిలీజ్. మహేష్ బాబు, వెంకటేష్ కాంబినేషన్‌లో వచ్చిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్, మరోసారి థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అవుతోంది. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ ఊహించని స్థాయిలో ఉన్నాయి. కొత్త సినిమాల కంటే దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందన్న విశ్లేషణ ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తోంది.

ఎవరు హిట్ కొడతారో..

ఈ వారం హిట్ కొట్టేది ఎవరు అనేది పూర్తిగా మొదటి రోజు పబ్లిక్ టాక్ మీద ఆధారపడి ఉంటుంది. చావా, ఆఫీసర్ ఆన్ డ్యూటీ పెద్ద స్థాయిలో డిస్ట్రిబ్యూషన్ సపోర్ట్ ఉండటం కలిసి వచ్చే అంశం. కానీ డబ్బింగ్ సినిమాలకు మౌత్ టాక్ అనేది కీలకం. ఇక తెలుగు సినిమాలు చిన్న స్థాయిలో ఉండటంతో వాటికి తొలి రోజు నుంచి పాజిటివ్ టాక్ రావాల్సిందే. మొత్తానికి ఈ వారం సినిమాల రన్ ఎలా సాగుతుందో చూడాలి.




## ఎన్టీఆర్-నీల్.. స్కై ఈజ్ ది లిమిట్

యంగ్ టైగర్ ఎన్టీఆర్, మాస్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతోన్న సినిమా పట్ల అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచే ఇండస్ట్రీలో భారీ చర్చ నడుస్తోంది. అయితే ఈ సినిమా రేంజ్, కథ, బడ్జెట్ వంటి అంశాల గురించి ఇప్పటివరకు ఎలాంటి క్లారిటీ రాలేదు. అయితే తాజా అప్డేట్ ప్రకారం ఎన్టీఆర్ ఏప్రిల్ నుంచి పూర్తిగా ఈ సినిమా షూటింగ్‌లో బిజీ కానున్నాడు. దాదాపు ఏడు నెలల పాటు కంటిన్యూ షెడ్యూల్స్ ప్లాన్ చేసి ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రశాంత్ నీల్ గత సినిమాల ద్వారా తన స్టైల్‌ను ఎస్టాబ్లిష్ చేసుకున్నారు. కేజీఎఫ్ సిరీస్, సలార్ లాంటి సినిమాల్లో భారీ యాక్షన్ బ్లాక్‌లతో ప్రేక్షకులను థ్రిల్ చేశారు. ఇప్పుడు ఎన్టీఆర్ కోసం మరింత ఇంటెన్స్ ప్రాజెక్టు రెడీ చేస్తున్నారని టాక్. ఈ సినిమా కథ ఇప్పటివరకు ఇండియన్ స్క్రీన్‌పై ఎప్పుడూ చూడని రేంజ్‌లో ఉంటుందని మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత హింట్ ఇచ్చారు. ఇది సాధారణ కమర్షియల్ సినిమా కాదని, యాక్షన్ రేంజ్ గురించి ఊహించలేరని, బాక్సాఫీస్‌పై సునామీ సృష్టించే మూవీ అవుతుందని చెప్పి అంచనాలను తారాస్థాయికి తీసుకెళ్లారు. అలాగే ఇప్పటివరకు ఇండియన్ స్క్రీన్ పై చూడని ఓ యూనిక్ స్క్రిప్ట్ అవుతుందని తెలిపారు. ఇక రిలీజ్ మాత్రం అనుకున్న సమయానికి రిలీజ్ చేయాలనే ఆలోచనతో ఉన్నట్లు కూడా క్లారిటీ ఇచ్చారు. సినిమాను ఎనౌన్స్ చేసినప్పుడు 2026 సంక్రాంతికి రిలీజ్ చేయాలని ఓ టార్గెట్ ఫిక్స్ చేసుకున్నారు. ఇక 'దేవర' సినిమా తర్వాత ఎన్టీఆర్ వరుసగా హై బడ్జెట్ సినిమాలు లైన్‌లో పెట్టాడు. వార్ 2 పూర్తయిన వెంటనే ప్రశాంత్ నీల్ మూవీ సెట్స్‌లో జాయిన్ కానున్నాడు. ఈ సినిమా గోల్డెన్ ట్రయాంగిల్ నేపథ్యంలో సాగుతుందని, ఎన్టీఆర్ ఓ మాఫియా సామ్రాజ్యాన్ని నిర్మించే కథాంశంగా ఉండబోతుందని లీకులు వచ్చాయి. అయితే ఇప్పటి వరకు ఏదీ అధికారికంగా రివీల్ చేయలేదు. కానీ ఈ మూవీ 'స్కై ఈజ్ ది లిమిట్' అని నిర్మాత చెప్పిన మాటలు చూస్తే.. భారీ స్కేల్‌లో రూపొందబోతున్న సినిమా అని స్పష్టంగా అర్థమవుతోంది. ఈ సినిమాకు ఇప్పటికే 400 కోట్ల బడ్జెట్‌ను మైత్రి మూవీ మేకర్స్ కేటాయించినట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. అంతే కాదు, ఇది ఎన్టీఆర్ కెరీర్‌లోనే అతిపెద్ద హై బడ్జెట్ ప్రాజెక్ట్‌గా నిలవనుందట. ప్రశాంత్ నీల్ మాస్ యాక్షన్ ఎలివేషన్స్‌తో, ఎన్టీఆర్ స్టైలిష్ లుక్‌తో భారీ విజువల్స్‌తో తెరకెక్కబోతోంది. ఇప్పటి వరకు ఎన్టీఆర్ కెరీర్‌లో 1000 కోట్ల క్లబ్‌కి చేరిన సినిమా లేదు. కానీ, నిర్మాత మాటలు చూస్తే ఈ సినిమా వెయ్యి కోట్ల సినిమా అనే హింట్ ఇచ్చినట్టే. ఇండియన్ మార్కెట్‌తో పాటు



అంతర్జాతీయ స్థాయిలో భారీగా రిలీజ్ చేయాలని మైత్రి మూవీ మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని సమాచారం. మొత్తానికి ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ సినిమా అనౌన్స్‌మెంట్‌కి ముందు నుంచే హైప్ భారీగా ఉంది. నిర్మాత నవీన్ మాటలు అంచనాలను మరింత పెంచేశాయి. ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటివరకు చూడని ఓ యూనిక్ స్క్రిప్ట్‌తో భారీ హిట్ రావడం ఖాయమంటూ ప్రొడ్యూసర్ కన్ఫిడెంట్‌గా చెప్పడం.. అభిమానులను మరింత ఉత్సాహానికి గురిచేస్తోంది. మరి.. ఈ హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందో చూడాలి.


EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com